ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123043

సంపుటి 15
సంచిక 143

విజయవాడ, నవంబరు 25, 1974 సోమవారం

4 పేజీలు
25 పైసలు

ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైనవి
ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన బాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా అయటకు పోవీయక మీ తీర్థకళకే కోర్చుతుము.
Depot: N.H.R. Nagar, 4 Lane, GUNTUR.
రేవతి టుబాకో కంపెనీ, గోలిగూడ, హైద్రాబాద్ (A.P.)

దేశీయ వైద్యవిధానాలపై తిరిగి మోజు

న్యూఢిల్లీ, నవంబర్ 24— ఇండియాలోనేకాక విదేశాలలో కూడా ఆయుర్వేదం, యునానీ, సిద్ధ వైద్య విధానాలు తిరిగి విశేషాదరణ పొందుతున్నట్లు పి.టి.ఐ. ఫీచర్స్ కరస్పాండెంట్ తెల్పుతున్నారు. సమాజంలో ఏ ఏదో ఒకవర్గంలో కాకుండా దాదాపు అన్ని వర్గాలలో దేశీయ వైద్య విధానాల ఎట్ల ఆదరణ వానటికీ పెరుగుతున్నట్లు కొందరు అధికారులతో, ప్రాక్టీషనర్లతో జరిపిన ఇంటర్వ్యూల ద్వారా ఈ విషయం విదితమైనట్లు ఆయన పేర్కొన్నారు.

ఒక కోటి పెట్టుబడితో రాష్ట్రానికి ప్రత్యేకంగా విత్తనాల సంస్థ ఏర్పాటు

ప్రాథమిక సన్నాహాలు చేయడానికి స్పెషల్ ఆఫీసర్ నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24—సొంత విత్తనాల సరఫరా వ్యవస్థను ఏర్పాటుచేసుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం కన్నకలలు అటి కార్పొరేషన్‌ను నెలకొల్పే విషయం ప్రాథమిక కార్యక్రమాలు పూర్తిచేయడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించడంతో కార్యరూపాన్ని పొందాయి. ఈ నూతన సంస్థ అనుమతి పొందిన పెట్టుబడిగా ఒక కోటి రూపాయలు పుండాలని కూడా నిర్ణయించారు.

వ్యవసాయం, రవాణాశాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు, ఈ విషయాన్ని నేడు పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సంకల్పించిన విత్తనాల కార్పొరేషన్‌లో నేషనల్ సీడ్‌కార్పొరేషన్ భాగస్వామ్యాన్ని గురించి. అది మంజూరుచేయగల పెట్టుబడి గురించి కూడా కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో ఢిల్లీలో చర్చలు జరపగలనని శ్రీ చొక్కారావు తెలియజేశారు.

మంత్రి శ్రీ చొక్కారావు నేటి సాయంత్రం ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన సీడ్ కార్పొరేషన్ అన్నింటికాలా విత్తనాలను ఉత్పత్తి చేయడానికి సొంత క్షేత్రాలను నిర్వహిస్తుంది. అవసరమైతే ఇతర ప్రదేశాలనుంచి కూడా అది విత్తనాలను కొనుగోలు చేస్తుంది. అది విత్తనాలను రైతులకు సరఫరా చేస్తుంది

వ్యవసాయం ప్రధానంగాగల ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు దేశంలోని ఇతర ప్రాంతాలనుంచి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసికొనడంలో చిక్కులను ఎదుర్కొంటున్న కారణంగా రాష్ట్రానికి ప్రత్యేకంగా సీడ్స్ కార్పొరేషన్ అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడింది. మరి రాష్ట్రంలో ని రైతుల అవసరాలను దృష్టిలో గలిగిన స్థితిలో నేషనల్ సీడ్‌కార్పొరేషన్ లేకపోవడం కూడా ఇందుకు మరొక కారణం

రాష్ట్రానికి హెచ్చుగా ఎరువుల సప్లయి సమస్య

రాష్ట్రానికి తగినంతగా సరాలంలో ఎరువులను సప్లయిచేయవలసిన అవసరాన్ని గురించి కేంద్రానికి నత్యచెప్పడానికి శ్రీ చొక్కారావు కృషిచేస్తారు.

ఈ పరిస్థితులకి రైతులకు స్వల్పకాలిక ఋణసహాయం చేయడానికి ఎన్నిండు కోట్ల రూపాయలను మంజూరుచేయాలని కూడా ఆయన కేంద్రాన్ని కోరగలరని చెప్పినారు.

రాష్ట్రంలో పేరుకుపోయిన వ్రత్తి. పొగాకు నిల్వలను పరిష్కరించడానికి తీసికొనవలసిన చర్యల గురించి టొబాకో బోర్డు నిర్మాణాన్ని శీఘ్రతరం చేయవలసిన అవసరాన్ని గురించి కూడా ఆయన చర్చిస్తారు

విత్తనాల కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే అనుమతిపొందిన పెట్టుబడిగా ఒక కోటి రూపాయలను మంజూరు చేసినట్టు శ్రీ చొక్కారావు చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయశాఖ ఆధీనంలోవున్న విత్తన క్షేత్రాలను క్రమంగా కార్పొరేషన్ స్వాధీనం చేసికొనగలదని ఆయన చెప్పారు.

వెర్వేసు ప్రాజెక్టుల కింద లభించగల ప్రభుత్వం బంజరు భూములలో నారవంతమైనవాటిని ఈ కార్పొరేషన్‌కు అప్పగించగలరని కూడా ఆయన తెలిపారు

బంగాళాఖాతంలో వాయుగుండం

దక్షిణ కోస్తా జిల్లాలలో విస్తారంగా వర్షాలు

న్యూఢిల్లీ నవంబర్ 24 — బంగాళాఖాతంలో నాగపట్నానికి తూర్పుగా 800 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం ఏర్పడినట్టు వాతావరణ పరిశోధన కార్యాలయం ప్రకటించింది.

ప్రస్తుత మానవల ప్రకారం ఇది మరింత తీవ్రరూపు దాల్చుతుం. వాయవ్య దిశగా ఏయ వింతవచ్చు దీని ప్రభావంవల్ల రానున్న 48 గంటలలోను తమిళనాడు, దక్షిణ ఆంధ్రకోస్తాలో విస్తారంగా వర్షంపడవచ్చు

అదే కాలంలో మిగతా తమిళనాడు, కర్ణాటక కేరళలో కూడా విస్తారంగా వర్షాలు పడవచ్చు.

హంగరీ ప్రధాని హైదరాబాద్ రాక

హైదరాబాద్, నవంబరు 24—హంగరీ ప్రధాని జెనోపాక్ బారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో నేడిక్కడకు వచ్చినమేరకంగా వచ్చారు.

ఆయనతోపాటు 32 మంది మంత్రులు, అధికారులుకూడా వచ్చారు.

విమానాశ్రయంవద్ద ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మిలిటరీ సివిల్ అధికారులు, మంత్రులు, లెజిస్లేటర్లు స్వాగతం చెప్పారు

విమానాశ్రయంనుంచి రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు.

ఇక్కడ 24 గంటలు గడుపుతారు

హంగరీ ప్రధాని గ్లాస్ ఫ్యాక్టరీ హెడ్ ఎమ్ టి సందర్శిస్తారు.

జెనోపాక్ పతిమజీ బాలభవన్‌లో బాలల సాంస్కృతిక ఉత్సవం తిలకిస్తారు.

రైల్వే కార్మికులకు నాయకత్వం

శ్రీ గిరిని కోరనున్నట్టు శ్రీ ఫెర్నాండెజ్ వెల్లడి

అనంతపురం, నవంబరు 24 — వారం రోజులలో మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని బెంగుళూరులో కలుసుకుని, తమ ఆందోళనకు నాయకత్వం వహించవలసిందని కోరతానని రైల్వే కార్మికుల పోరాట జాతీయ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ మొన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడకు సమీపంలోని గుంతకల్లు వద్ద నిన్న రాత్రి జరిగిన సభలో మాట్లాడుతూ రైల్వే కార్మికుల కోర్కెలను అంగీకరించ వలసిందని, ఉద్యోగాల నుంచి తొలగించిన వారిని తిరిగి పనిలో పెట్టకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి రైల్వే బోర్డును తిరిగి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల రిలే నిరాహారదీక్ష

కాకినాడ, నవంబరు 24 — ఇంటర్నల్ ఎక్సామినేటర్ నీక్కుకింద విద్యార్థులు అందరికీ స్టయిపండ్ ఇవ్వాలని కోరుతూ నెడిక్కడి ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఇద్దరు మూడవ సంవత్సర విద్యార్థులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు

ప్రస్తుతం నెహరూ టెక్నాలజికల్ యూనివర్సిటీ మాత్రం ప్రతి విభాగంలో మొదటి ఎదిమందికి స్టయిపండ్ ఇస్తున్నది.

దిగుమతి లైసెన్సుల కుంభకోణం ఛార్జిషీటు అంశాలు

న్యూఢిల్లీ, నవంబరు 24— పుదుచ్చేరి సంస్థల లైసెన్సులకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలని అప్పటి విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్ ఎన్. మిశ్రా అభిలషించినట్టు, అప్పుడు ఈ వ్యవహారాలు చూస్తున్న శ్రీ ఎన్. కె. సింగ్ తన నోట్‌లో పేర్కొన్నారు.

శ్రీ మిశ్రా రైల్వే శాఖను స్వీకరించిన రోజే అంటే 1973 ఫిబ్రవరి అయిదవ తేదీతో వున్న శ్రీ ఎన్. కె సింగ్ నోట్‌ను సి.బి.ఐ.దర్యాప్తు ప్రాతిపదికగా ఢిల్లీ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేసిన అభియోగపత్రానికి పొందుపరిచారు.

సి.బి.ఐ. దర్యాప్తు ఇంకా రహస్యంగానే వుంది. దాన్ని పరిశీలించి సమర్పించాలా అవసరం లేదా అన్న సమస్యపై లోకపాల్ స్పీకర్ ఇంకా తుదితీర్పు ఇవ్వలేదు.

శ్రీ ఎన్. కె. సింగ్ నోట్‌లో ఇలా వుంది:

"ఈ కేసును త్వరగా పరిష్కరించాలని మంత్రి అభిలషిస్తున్నారు. ఎట్లిక్ నోటీసులో పేర్కొనడం సరిగా లేదని మంత్రి అభిప్రాయపడ్డారు. అప్రియంలుకు ఏర్పడిన అన్యాయం ఒకటి జరిగిన ఎక్కడో దీగుమతుల కంట్రోల్ నిబంధనలకు అనుగుణంగా వాటిని సరిదిద్దడానికి చర్యలు గైకొనవలసివుంది."

అభియోగపత్రంలో ఇలా వుంది:

"పుదుచ్చేరి కంట్రోలర్ నివేదిక 1973 ఫిబ్రవరి 22 వ తేదీన అందిన తర్వాత ఈ వ్యవహారాలన్నీ శ్రీ కె రామన్, శ్రీ కె ఎన్. ఆర్. పిళ్ళేలు పునఃపరిశీలించి యానామ్ మాహేలకు చెందిన ఏడు సంస్థలకు తగు సహాయం చేయాలని సిఫారసు చేశారు. ఈ సిఫారసును చీఫ్ కంట్రోలర్ శ్రీ టోస్ మల్లికి కూడా ఆమోదించారు.

"ఆ తర్వాత 1973 సెప్టెంబర్ 8వ తేదీన వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి. పి. భట్టాచార్యా ఈ క్రింది ఉత్తర్వు జారీ చేశారు యానామ్, మాహేలకు చెందిన దిగుమతిదార్లకు కొంత అన్యాయం జరిగినట్టు చీఫ్ కంట్రోలర్ అభిప్రాయపడిన దృష్ట్యా. ఈ ప్రతిపాదనకు నేను అంగీకరిస్తున్నాను.'

"కె ఎన్. ఆర్. పిళ్ళే మంచి తేదీ మేరకు 1973 సెప్టెంబర్ 18వ తేదీన శ్రీతుల్ మోహన్‌రామ్ వ్యక్తిగతంగా ఒక వర్తమానం పొందారు. శ్రీతుల్ మోహన్‌రామ్ 1972 నవంబర్ 17 వ తేదీ - అప్పటి విదేశ వాణిజ్య మంత్రిని కలుసుకొని యానామ్, మాహే వ్యాపారులకు కొంత సహాయం మంజూరు చేయవలసిందిగా కోరగా, అందుకు ఆయన అంగీకరించిన తర్వాతనే శ్రీ తుల్, మోహన్‌రామ్‌కు ఈ వర్తమానం పంపారు

"1973 నవంబర్ 18 వ తేదీన 1955 జనవరి—జూన్ నుంచి 1959 ఏప్రిల్ సెప్టెంబర్ వరకు ఆ వ్యాపారులకు ప్రత్యేకంగా అదనంగా లైసెన్సులు మంజూరుచేయవలసిందిగా చీఫ్ కంట్రోలర్ పుదుచ్చేరి కంట్రోలర్‌కు ఆదేశాలు జారీచేశాం. దాని ప్రకారం 18 లక్షల 50 వేల 871 రూపాయల విలువ గల 71 లైసెన్సులను 1974 మార్చి 30వ తేదీన, 10 లక్షల 64 వేల 24 రూపాయల విలువగల లైసెన్సులను 1974 జూన్ ఎనిమిదవ తేదీన ఆ వ్యాపారులకు పుదుచ్చేరి కంట్రోలర్ మంజూరు చేశారు

దీనివల్ల ప్రయోజనం పొందిన వ్యాపారులు వీరు: శ్రీయుతులు ఎస్. గణపతిరావు, ఎ ఎం. అబూబేకర్, ఎస్ మహమ్మద్ జకారియామారికర్, ఎ పరిమిత్తు రెడ్డి ఆర్. ముత్తయన్, కుచార్ స్టోర్స్ ఎస్. చిదంబరన్ వీరంతా లాగశ యానామ్.మాహేలలో వ్యాపారం చేస్తున్నట్టు చార్జిషీట్‌లో పేర్కొన్నారు.

లైసెన్సులు మంజూరు చేయవలసింది. శ్రీ తుల్ మోహన్‌రామ్ చేసిన విజ్ఞప్తిని విదేశ వాణిజ్యమంత్రిత్వశాఖ తిరస్కరించిన తర్వాత 1972 జూన్‌లో ఈ విషయాన్ని తిరగదోడారు. 1972 మే 17 వ తేదీన సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ పి. కేశవపిళ్ళై విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇది జరిగింది. ఈ విషయాన్ని అప్పటి న్యాయ మంత్రిత్వశాఖ పరిశీలనకు పంపారు. 1972 ఆగస్టు 21 వ తేదీన ఈ కేసును మంత్రి తిరగదోడారని. అలా జరిగితే దాదా చేయవచ్చునని. అప్పుడు దాన్ని సమర్థించుకొనవలసి వుంటుందని దిగుమతి లైసెన్సుల చీఫ్ కంట్రోలర్ సలహా ఇచ్చారు

ఛార్జిషీట్‌లో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"ఈ దశలో శ్రీ తుల్ మోహన్‌రామ్ విదేశ వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఈ వ్యవహారాన్ని చూస్తున్న శ్రీ ఎన్. కె. సింగ్‌ను కలుసుకొన్నతర్వాత యానాం, మాహే వ్యాపారులు ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసుకున్న పిటిషన్లను ఉపసంహరించు న్ని తర్వాత మాత్రమే వీటిని గురించి పరిశీలించాలని శ్రీ ఎస్ ఎం. పిళ్ళే, శ్రీ కె వి. వయక్‌లు చెప్పారు

"దాని ప్రకారం ఆ రిట్ దరఖాస్తులను 1972 సెప్టెంబర్ 11వ తేదీన వారి అడ్వకేట్ సర్దార్ పాశు ఎంగ్ ఉప సంహరించుకున్నారు. ఈ మేరకు మంత్రి శ్రీ ఎన్. ఎన్. మిశ్రాకు 1972 సెప్టెంబర్ 16 వ తేదీన తెలియజేశారు

"ఇంతకుముందు హామీఇచ్చిన మర్నాడు తిలో తన కక్షిదార్లకు లైసెన్సులు మంజూరుచేయవలసిందిగాచీఫ్‌కంట్రోలర్‌ను ఆదేశించాలని కోరారు. 1972 నవంబర్ ప్రాంతంలో ఈ వ్యవహారాన్ని చూస్తున్న శ్రీ తుల్ మోహన్‌రామ్ శ్రీ యోగేంద్రదూతోను సంప్రతించి శ్రీ మిశ్రాకు సమర్పించడానికి ఒక మెమొరాండం సమకూర్చి పంపారు శ్రీమిశ్రా దూరాలోచించారు.

"1972 నవంబర్‌లో శ్రీ తుల్ మోహన్‌రామ్ ఇంటివద్ద ఆయనతోను, శ్రీ యోగేంద్రదూతోను సంప్రతించి శ్రీ మిశ్రాకు సమర్పించడానికి ఒక మెమొరాండం సమకూర్చి పంపారు శ్రీమిశ్రా దూరాలోచించారు.

"దీన్ని శ్రీతుల్ మోహన్‌రామ్ తనకు ఇచ్చిన వార్త మీట్ సర్దార్ లెటర్ హెడ్‌పై 1972 నవంబర్ 17 వ తేదీన శ్రీ పిళ్ళే సైపుచేశారు తనకు తెలిసి కొంతమంది దక్షిణాది ఎం. పి. లు పంత కాలు చేకరించగలరని శ్రీ ఎన్ మోహన్ రామ్. శ్రీ యోగేంద్రదూతకు శ్రీ పిళ్ళే సూచించారు. అయితే ఎం. పి. ల పంత

(మిగతా 2 వ పేజీలో)

అనధికారులతో స్వచ్ఛంద సేవా సంఘాల ఏర్పాటు

కరెంటు అక్రమ వినియోగం అదుపుకు రాష్ట్ర విద్యుత్‌బోర్డు చైర్మన్ శ్రీ తాతారావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24—విద్యుత్ అక్రమ వినియోగాన్ని అరికట్టే నిమిత్తం అనధికారులతో కూడిన స్వచ్ఛంద సేవా సంఘాలు అవసరమని. విద్యుత్ అక్రమ వినియోగంవల్ల ప్రజలు అప్రమత్తులై వుండాలని రాష్ట్ర విద్యుత్‌బోర్డు చైర్మన్ శ్రీ నాల్లా తాతారావు నేడు సూచించారు.

విద్యుత్ అక్రమ వినియోగంవల్ల విద్యుత్ బోర్డుకు నష్టవత్సరానికి ఎనిమిదికోట్ల నష్టం వస్తున్నదని శ్రీ తాతారావు పేర్కొన్నారు.

ఇక్కడకు సుమారు 50 కి మీటర్ల దూరంలోగల తువకూరి తాలూకా కొలమసాక గ్రామంలో 132 కిలోవాట్ల శక్తిగల ఆలెరు సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తూ ఆయన మాట్లాడారు.

గ్రామాలకు, వ్యవసాయ అవసరాలకు తక్కువ రేట్లపై విద్యుత్ సప్లయి చేయడం వల్ల రాష్ట్ర విద్యుత్‌బోర్డు ఏతిసంవత్సరం 14 కోట్ల రూపాయలు పోగొట్టుకొంటున్నదని శ్రీ తాతారావు తెలియజేశారు

ఈ పరిస్థితులలో వ్యవసాయ అవసరాలకు చేసే సప్లయి రేటును ఇక తగ్గించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

విద్యుత్ సప్లయిలో ఆటంకాల గురించి, గడిచిన అంశాలపై వక్తలు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ త్వరలోనే లోపాలను సరి చేయడం జరుగుతుందని అన్నారు

పలకు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ పి ఎస్. రావు అధ్యక్షత వహించారు.

పాలనా వ్యవస్థ బోర్డుకు కల్పించవలసిందని అనధికారులకు ఆయన విజ్ఞప్తిచేశారు

బదిలీలు ఎరిపాలన సంబంధమైన వ్యవహారాలు కనుక బదిలీల విషయంలో జోక్యం చేసుకొనవలదని అనధికారులకు శ్రీ రావు విజ్ఞప్తిచేశారు

తొలుత శ్రీ కె రంగయ్యచెట్టి పలికిన పలుకు స్వాగతం చెప్పారు.

ఒక బ్యాంకికి ఒకే ట్రేడ్ యూనియన్

ఆంధ్ర బ్యాంకి ఉద్యోగుల సభలో చైర్మన్ శ్రీ నారాయణ్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 24 — ఒకప్పుడైనా క్రమశిక్షణగల ట్రేడ్ యూనియన్ ప్రతి సంస్థకు అవసరమని. పిట్టు ట్రేడ్ యూనియన్లు వుండడంవల్ల సంస్థకే కాకపోయి సిబ్బందికూడా బాధపడ్డారనటానికి నేటి ఉదాహరణ ఇక్కడ అంధ్రబ్యాంకి అధికారులు ఇక్కడ అంధ్రబ్యాంకి అధికారుల ఏకైక ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మాదిరి వార్షిక సమావేశాలకు ప్రాంతీయాధికారులు చేస్తూ ఆంధ్ర బ్యాంకి చైర్మన్ శ్రీ కె శ్రీ నారాయణ్ పేర్కొన్నారు

బ్యాంకర్స్‌గా అనేక బాధ్యతలు మోసేటి మెంబర్స్ పున్నారు. ప్రజలు డిపాజిట్ చేసిన డబ్బు దుర్వినియోగం కాకుండా పు చేటట్టు చూడాలి. ఆ దిశగా ఒక నిర్దిష్ట పథకాన్ని కలిపాలు మనుల చేయవలసి వుంటుందని అయన అన్నారు.

ప్రజల బ్యాంకులలో పబ్బు లేకుండేటట్టు కొన్ని అలవాటును కలిగించాలని. అందు కోసమే గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకి శాఖలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు

దేశంలో అధిక శాఖలను కలిగివున్న బ్యాంకులలో బ్యాంకి ఒకటిగా ఉన్నదని అన్నారు ఆధునీకరించబడిన బ్యాంకులతో సమానంగా ఆంధ్రబ్యాంకికూడా పనిచేసే పద్ధతి పురోగతికి పాటుపడుతున్నదని. ఒకప్పుడు పనులు లేకుండా ప్రజల డిపాజిట్లు పడిపోయినా ఎదిటట్లు చూడాలని అయన అధికారులకు విజ్ఞప్తిచేశారు.

సమావేశాలకు అధికారిగా బ్యాంకి అధ్యక్షుడు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు బ్యాంకి అధికారి మాదిరి ఆయన కూడా ఆంధ్ర బ్యాంకి అధికారులకు ఒక సందేశం ఇస్తూ ఆంధ్ర బ్యాంకి చైర్మన్ శ్రీ కె శ్రీ నారాయణ్ పేర్కొన్నారు

రాష్ట్రంలో టూరిస్టులకు అదనపు సౌకర్యాలు

ఆర్.టి.సి., టూరిజం శాఖ, కేంద్ర సంస్థల భాగస్వామ్యంలో కొత్త సంస్థ స్థాపన సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 24—టూరిజం అభివృద్ధికి, రాష్ట్రంలో టూరిస్టులకు మరింత సౌకర్యాలు కల్పించడానికి ఆర్. టి. సి., రాష్ట్ర టూరిజం శాఖ, భారత టూరిజమ్ అభివృద్ధి సంస్థలు భాగస్వాములుగా ఒక కొత్త సంస్థను నెలకొల్పాలని సంకల్పించినట్టు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ శ్రీ బోలవాడి సదాశివసింగరావు నేడు వెల్లడించారు.

రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు కార్యాలయంలో శ్రీ సదాశివసింగరావు ఒక వ్రత్తికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఈ సంస్థల మధ్య ప్రస్తుతం ఎట్టి సమన్వయం లేదని. దీనివల్ల టూరిస్టులు పెట్టుబడులు ఎదుర్కొనవలసి వస్తున్నదని అన్నారు.

రాష్ట్ర టూరిస్టు కోచ్‌లను నడుపు న్న రాష్ట్ర రవాణా సంస్థ అధీనంలో అతిథి భవనాలు, టూరిస్టు హోటల్స్ లేవని శ్రీ సదాశివసింగరావు చెప్పారు. అందువల్ల టూరిస్టులకు ఆహారం, నివాస సౌకర్యాలు కలిగించ లేకపోతున్నదని ఆయన అన్నారు. అదే సమయంలో పెట్టుబడి అతిథి భవనాలను, హోటల్స్‌ను తన ఆధీనంలో వుంచుకొన్న టూరిజం శాఖకు మాత్రం టూరిస్టులను తీసుకొనివెళ్ళడానికి బస్సులు లేవని శ్రీ సదాశివసింగరావు చెప్పారు.

భారత టూరిజమ్ డెవలప్‌మెంట్ సంస్థ పట్టు పెట్టు పీఆర్‌టిసిలోనుండి బస్సులు కలపగలదని. అయితే ఆ సంస్థకు ఆర్.టి.సి. సర్వీసులు. టూరిస్టు హోటల్స్ లేకుండడమే పెట్టుబడి ఇక్కడంతులను ఎదుర్కొంటున్నదని అయన వివరించారు.

భారత టూరిజం డెవలప్‌మెంట్ సంస్థ వద్ద వున్న పెద్దపు వాహనాల ఎర్పాటు బాగా అధ్వాన్నంగా వున్నదని అయన అన్నారు. రాష్ట్రంలో అవి ఎక్కడైనా చెడిపోయినవిషయాలో, తగు అధికారుల అనుమతి తీసుకొని హైదరాబాద్‌నుంచి ప్రయాణికుల మెకానిక్‌లను పంపవలసివస్తున్నదని శ్రీ సదాసింగరావు చెప్పారు

ఈ పరిస్థితులలో ఈ సంస్థల మధ్య సమన్వయం పుర్పుపడంలో టూరిస్టులకు ప్రమోజనకారిగా పుంటగలదని అయన అన్నారు. టూరిజం అభివృద్ధి సంస్థను చెందిన శిక్షణాలను ఆర్. టి. సి. కిర్యాహకులు అలా చేసినప్పుడు అశకలాలు చెడిపోయిన ఎక్కడో అక్కడకు నడుపంలో వున్న ఆర్. టి సి డిపోలు వాటిని బాగుచేయగలవని. లేదా వాడికి బదులుగా వాహనాలను పంపగలవని. అప్పుడు టూరిస్టులకు ఎట్టి ఇబ్బంది వుండబోదని ఆర్. టి. సి. చైర్మన్ పేర్కొన్నారు.

జంటనగరాలకు అదనంగా బస్సులు

ఈ వ్రత్తికా గోష్ఠికి హాజరైన ఆర్. టి. సి. ఇన్‌చార్జి చీఫ్‌మెకానిక్ శ్రీ ఆకుతోటసింగ్ మాట్లాడుతూ, ఈ నెలలో నే ఇరవయినగరాలలో 50 కొత్త బస్సులు. 14 కొత్త రిజర్వ్‌డ్ బస్సులను ప్రవేశపెట్టగలదని వెల్లడించారు.

గత కొద్దిరోజులుగా నగరంలో కొత్తగా బస్సులను ప్రవేశపెట్టినట్టు అయన చెప్పారు

నగరంలో ఒకసారి కొత్తగా ఇన్ని బస్సులను ప్రవేశపెట్టడం ఇదే ప్రథమమని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

రాబీ సీజన్‌లో ఎనిమిదిలక్షల ఎకరాలలో వరి సాగుబడికి ఏర్పాట్లు: మంత్రి ప్రకటన

రైతులకు పుష్కలంగా ఎరువుల సరఫరాకు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, నవంబర్ 24 — రబీసంవత్సరం 83.84 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తిచేసి రాష్ట్రం రికార్డు స్థాపించింది. ఇందులో ఈ సంవత్సరం ఉత్పత్తిఅయిన 63.5 లక్షల టన్నుల బియ్యం కూడా ఉన్నాయి

నేటి ఉదయం ఇక్కడి పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ వ్యవసాయ, రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు, 1974—75 సంవత్సరంలో రాబీఎంట ఆదుణంలో ఉత్పత్తి పెంపుదలకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు

ఇంతవరకు గతంలో 1967—68 సంవత్సరంలో రాష్ట్రంలో 43 71.630 టన్నుల బియ్యం ఉత్పత్తిచేయడం జరిగింది ఆ తరువాత 1970—71 సంవత్సరంలో 46 50 100 టన్నుల బియ్యం ఉత్పత్తిచేయడం జరిగింది.

వాణిజ్య పంటల ఉత్పత్తిలో కూడా పురోగతి సాధించినట్టు ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు పరిశోధనలనుంచి ఏగుమతి చేయబడుతున్న ఈజిప్షియన్ వ్రత్తి ఈ సంవత్సరం కర్నూలు జిల్లాలో విస్తారమైనదిగా ఎండిస్తున్నట్టు అయన తెలియజేశారు

గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మూడు లక్షల ఎకరాలలో పొడుగు పింజ వ్రత్తి సాగిస్తున్నట్టుగా రెండు సంవత్సరాలలోనే ఇది సాధించినట్టు మంత్రి చెప్పారు.

రాబీపంట ఉత్పత్తి ఎక్కువ చేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ శ్రీ చొక్కారావు. ప్రత్యేక రాబీఎంట సాగుకిందకు అదనంగా ఎనిమిది లక్షల ఎకరాలను తీసుకొచ్చినట్లు తెలియజేశారు. ఇదేగాక. గుంటూరు, నెల్లూరు జిల్లాలలో నాగార్జునసాగర్ కింద 1.5 లక్షల ఎకరాలలో వేసవిసాగు పంట కిందకు తీసుకొచ్చినట్టు మంత్రి చెప్పారు.

ఖమ్మంజిల్లాలోని వాలేరు రిజర్వాయరు కింద మరి 22 వేల ఎకరాల భూమి వేసవిసాగు పంట చేయడానికి ఉపయోగిస్తారని అయన వెల్లడించారు.

ఎరువులు, యూరియా

రైతులకు సకాలంలో అవసరమైన మొత్తాలలో ఎరువుల సప్లయికి హామీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. రైతులకు సకాలంలో యూరియా లభ్యమయ్యేటట్టు కూడా చూస్తుంది.

ఎరువుల వ్యాపారస్థులకు ప్రాంతాలలోని నిష్పాలకులకు ప్రాతిపదికపై అవసరమైన చోట్లకు సమితి కేంద్రాలకు ఎరువులు రవాణా చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలను జారీచేసింది వ్యవసాయం ప్రయోజనాల కోసం ఎలాంటి కోత లేకుండా విద్యుత్ సరఫరాను అంతరాయం లేకుండా సప్లయి చేయడానికి విద్యుత్ శక్తి బోర్డు అంగీకరించింది ఈ దిశలో చర్యలు తీసుకున్నట్టు మంత్రి వెల్లడించారు.

యంత్రాలాగం పటిష్టత

పైనుంచి కిందివరకు పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పరిశీలనగా నే రికార్డు ఉత్పత్తి సాధ్యమైంది.

ప్రభుత్వ వ్యవహారం కొన్నిచోట్లలో. ఇతర సమస్యలు పరిష్కరణ కార్యక్రమాలతో సంబంధం పెట్టుకుంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులతోపాటు సిబ్బందులను కూడా బృందాలలో రంగంలోకి దిగి జరిగింది

రైతులతో సరాసరి చర్చలు జరపడానికి వారు రాష్ట్రంలో ఎక్కడికి చేరి పట్టు చేయడం జరిగింది అధికారులు పరిస్థితులను పరిశీలించడానికి ప్రయత్నిస్తారు. అవసరమైతే (మంత్రి) గారు వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె సుబ్రహ్మణ్యం. వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ వీరరాఘవరావు రాష్ట్రంలో పర్యటించగల అవకాశాలు జరుపుతున్నారు. కలెక్టర్లతోను ఇతర అధికారులతోను చర్చలు జరిపి. అక్కడికక్కడే నిర్ణయాలు చేస్తారు

ప్రజాప్రతినిధులందరూ తాము కావలసింది అధికారులు కదలడం. అక్కడికక్కడే నిర్ణయాలు చేయడం తనకు కావలసిందని శ్రీ చొక్కారావు ప్రకటించారు.

గతంలో అలక్ష్యం చేసిన వివిధ ప్రాజెక్టుల కింద పున్న ప్రాంతాల అభివృద్ధిపట్ల జాగ్రత్తలు తీసుకోవడానికి సీనియర్ ఆఫీసర్ శ్రీ హనీఫ్ అలీని ప్రత్యేకంగా నియమించినట్టు ఆయన చెప్పారు. అదే విధంగా. వ్యవసాయం, ఎకపోషణ, ఇరిగేషన్, సహకార శాఖలు, విద్యుత్శక్తి బోర్డు కార్యక్రమాలు సమన్వయ ఎరపడానికి వ్యవసాయ కమిషనర్‌గా పాలా సత్యనారాయణ ఐ ఎ ఎస్. ఆఫీసర్ శ్రీ కె.వి లాల్‌ను నియమించి ఉన్నారు అయన చెప్పారు.

కొయ్యలగూడెం సాగిన ఈప్రత్యేక గోష్ఠిలో వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె సుబ్రహ్మణ్యం కూడా పాల్గొన్నారు

కొలకరి వర్షాలు మధ

1974 నవంబర్ 25 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
కార్తీక శుద్ధ ఏకాదశి
ఏకాద : రా॥ 8-16
ఉత్తరాభాద్ర: ఉ॥ 11-39
వర్జ్యం: రా॥ 12-23 నుంచి 2-30 వరకు
* * *
1974 నవంబర్ 26 మంగళవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
కార్తీక శుద్ధ ద్వాదశి
ద్వాదశి: రా॥ 9-16
రేవతి: మ॥ 1-17
వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

విమానం పేల్చివేతకు గెరిల్లాల బెదరింపు

కయిరోలో నిర్బంధంలో వున్న 13 మందిని విడుదల చేసినట్టు టునీసియా మంత్రి వెల్లడి

టునిస్. నవంబరు 23— తాము దారి మళ్ళించి తీసుకువచ్చిన బ్రిటిష్ విమానాన్ని పేల్చివేయగలమని పాలస్తీనా గెరిల్లాలు నేడు బెదరించారు. వారు అంతకుముందు తమ నిర్బంధంలో వున్న 43 మంది ప్రయాణీకులలో ఒకరిని చంపివేశారు.

అయిదు నిమిషాలలోగా కంట్రోలు టవర్‌లో ప్రవేశించి బ్రిటిష్ ప్రతినిధి తమ సందేశాన్ని వినకపోయినట్టయితే "విమానానికి నష్టం" కలిగి తగలమని గెరిల్లాలు హెచ్చరించినట్టు ఓమాన్ కెప్టెన్ విమాన్రశయం అధికారులకు తెలియజేశారు.

లండన్‌నుంచి ఈ వ్యవహారం చూడ్డానికి వచ్చిన బ్రిటిష్ విదేశాంగ శాఖ అధికారి జేమ్స్ క్రేగ్. కంట్రోలు టవర్‌నుండి కెప్టెన్‌తో మాట్లాడినట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

ఈ వ్యవహారాన్ని శాంతియుతంగా ముగించివేయాలని గెరిల్లాలు కోరుతున్నట్టు కెప్టెన్ ఆయనకు తెలియజేసినట్టు ఆ వర్గాల వారు చెప్పారు

కైరోలో నిర్బంధంలోవున్న 13 మంది గెరిల్లాలను విడుదలచేసి. ఇక్కడకు తీసుకు రావడానికి బ్రిటిష్ ప్రభుత్వం కృషిచేయాలని గెరిల్లాలు కోరుతున్నారు

కయిరోలోని గెరిల్లాల విడుదల

కయిరోలోని 13మంది గెరిల్లాలు ఎస్తురం విడుదలయి ఇక్కడకు బయలుదేరినట్టు న్నారని ట్యూనీసియన్ ఆంతరంగిక మంత్రి తహార్ బెల్హోడా గెరిల్లాలకు తెలియజేశారు

నిర్బంధితులలో ఒకరి కాల్చివేత

గెరిలాలు తమ నిర్బంధంలో వున్న 43 మందిలో ఒకరిని కాల్చివేసినట్టు ట్యూనీసియా విదేశాంగ మంత్రి హబీబ్ చత్తి వార్తికా విలేకరులకు చెప్పారు దుర్మరణం పాలైన ప్రయాణీకుని పేరు కెర్ పెన్నర్. స్విట్జర్లాండ్‌లోని ఒక బ్యాంక్ డైరెక్టరు

ఈ క్లిష్ట సమస్యను పరిష్కరించడంలో తోడ్పడవలసిందిగా ఈజిప్టు అధ్యక్షుని, బిదేశాంగ మంత్రిని ట్యూనీసియన్ ప్రెసిడెంట్ హబీబ్ బోర్గిబా కోరుతున్నట్టు శ్రీ చత్తి చెప్పారు నిర్బంధంలోవున్న 13 మంది గెరిల్లాలను విడుదల చేయక తప్పదని బోర్గిబా శ్రీ చాదిక్‌కు తెలియజేశారని శ్రీ చత్తి అన్నారు.

రాత్రికి ఇక్కడికు వచ్చిన ఈజిప్షియన్ విమానంలో ఈ 13 మంది గెరిల్లాలు వున్నట్టు అంతకుముందు అధికారులు ఇచ్చిన సమాచారానికి, మంత్రిప్రకటనకు పొసగడం లేదు.

తమ తమ ప్రభుత్వాలను ఈ వ్యవహారంలో జోక్యంకుకోవలసిందిగాకోరాలని నళ్ళిన దేశాల రాయబారులకు తాము విజ్ఞప్తి చేసినట్టు శ్రీ చత్తి చెప్పారు

రాయబారుల నిరసన

ఇలావుండగా,ఇండియా, ఎత్తియోపియా, హాలెండ్, బ్రిటిష్ రాయబారులు, తమకు పత్రికలద్వారా తన్ను అధికారరీత్యా బాగా సవంగా ఏమి జరుగుతున్నదీ తెలియజేయడం లేదని పేర్కొంటూ, ఇథియోపియన్ అధికారుల ఎదనన తెలియజేశారు. వీరంతా విమానాశ్రయం విశ్రాంతిగదిలో వేచి వున్నారు

జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ నాయకత్వం

శ్రీ జె. పి. కి తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ భారతీయ లోకదళ్ నిర్ణయం

న్యూఢిల్లీ నవంబర్ 23— భారతీయ లోక్‌దళ్ తన శక్తి యుక్తులను, మొత్తం సాధన సంపత్తిని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వం కిందకు తీసుకువచ్చింది.

ఈ విషయం బి.ఎల్.డి చైర్మన్ శ్రీ చరణ్‌సింగ్ నేడొక ప్రకటనలో తెలిపారు.

జాతీయస్థాయిలో ప్రత్యామ్నాయ నాయకత్వం సమకూర్చడానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సాహసోపేతమైన నిర్ణయం గైకొనాలని. అట్టి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని శ్రీ చరణ్‌సింగ్ శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్‌కు విజ్ఞప్తి చేశారు

'జాతి జీవితంలో నిర్ణయాత్మకమైన ఈ దశలో సాంఘిక ఆర్థిక ఎదిగిన్నకు ఏకైక శక్తివంతమైన సాధనంగా రూపొందడానికి ప్రతి దేశభక్తుడు, ప్రతి రాజకీయ పార్టీ తమకు వ్యక్తిత్వాలను, అస్తిత్వాలను విలీనం చేయాలి" అని శ్రీ చరణ్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ ఏ ఐ, కాంగ్రెసు కుట్రకు వ్యతిరేకంగా వచ్చే ఎన్నికలలో సమర సారథిగా వుండాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సరైన తరుణంలో గైకొన్న నిర్ణయాన్ని హర్షిస్తున్నాము" అని అన్నారు.

ప్రతిపక్షాలలో చీలికవలన, మైనారిటీ ఓట్లు వచ్చిన కాంగ్రెసు పదేపదే అధికారాన్ని హస్తగతం చేసుకొంటున్నదని. "ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీతో చేతులు కలిపి, ఏకపక్ష పరిపాలన సాగించడానికి పెక్కు నియంతృత్వ తత్వాలను కాంగ్రెసు గైకొంటున్నదని విమర్శించారు.

కమ్యూనిస్టుపార్టీ విధానం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం విప్లవ వ్యతిరేక ఉద్యమమని, ప్రపంచ దేశాలలోను, ఇతర దేశాలలోను సామ్రాజ్యవాదుల ప్రపంచ వ్యాప్త ఎదురుదాడిలో భాగమని కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయపడుతున్నది.

ఈ వైఖరి సి పి ఐ. జాతీయ మండలి సమావేశంలో తర్కకు రూపొందించిన రాజకీయ ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నారు

మార్క్సిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీ కూడా "అతివాద అవకాశవాదిధోరణితో" వ్యవహరించి, విప్లవ ప్రతిఘాత శక్తులను బలపరుస్తున్నట్టు సి. పి. ఐ ఆరోపించింది.

ఇందిరాగాంధి ప్రభుత్వస్థానే మరొక ప్రభుత్వం

శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన వున్న ప్రస్తుత ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను సాధించలేదని. ఆ ప్రభుత్వం స్థానే "అతివాద, ప్రజాస్వామ్య శక్తుల ప్రభుత్వం" ఏర్పడాలని కమ్యూనిస్టు పార్టీ కోరింది

ప్రస్తుత పద్ధతికి ప్రత్యామ్నాయం కేరళ తరహా మిశ్రమ ప్రభుత్వాలని కమ్యూనిస్టు పార్టీ మాచించింది.

డిమాన్‌స్ట్రేటర్లు, ట్యూటర్ల పదవుల రద్దు

ఆంధ్ర విశ్వ విద్యాలయం సిండికేట్ సిఫారసు

విశాఖపట్నం, నవంబరు 23—ఆంధ్ర విశ్వ విద్యాలయం కళాశాలలు అన్నింటిలో, ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్ల పదవులను రద్దుచేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

అర్హులైన వారిని జూనియర్ లెక్చరర్లుగా ప్రమోట్ చేసి, ఇతరులకు తమ కర్తవ్యం పెంచుకుని, ప్రమోషన్ తమ యోగ్యత సాధించుకోవడానికి ఒక అవకాశం యివ్వాలని నేడు ఇక్కడ సమావేశమైన సిండికేట్ సూచించింది.

వెల్లెస్లీ కమిటీ పరిశీలన జరిపిన తర్వాత ఆపోయేట్ లెక్చరర్లను లెక్చరర్లుగా ప్రమోట్‌చేయాలని కూడా సిండికేట్ పేర్కొంటుంది

శ్రీ తిమ్మారెడ్డి సభ విఫలం

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబరు 23— మాజీ మంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి, పూర్వ సంయుక్త తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ వి. సత్యనారాయణరెడ్డి ప్రభృతి నాయకులు ప్రకటించేందుకు "జయప్రకాశ్ నారాయణ్ శాక సందర్శం" పేరుతో ఈ మధ్యాహ్నం సర్వోదయ కార్యాలయంలో ఏర్పాటయిన సమావేశం అపహాస్యమైంది.

"విద్యార్థులు, యువకుల సమావేశానికి జిర్జీన పనయానికి ఉన్నవారుకులు తప్ప ఎవరూ రాకపోవడంతో సచివాలయంవద్ద ఉపవాసకులు శిబిరంవద్దకు వక్తలు వెళ్ళారు

శ్రీ వి. సత్యనారాయణరెడ్డి. ఇ వి. ఎద్మ బాబుతో సచివాలయంవద్ద ఈ రోజు 18 మంది ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన షామియానా లో నిరసనవ్రతం పూనారు.

సత్యాగ్రహులతోసహా పాతిక మంది గుమిగూడిన సమావేశంలో ఆ తర్వాత నాయకులు ప్రసంగించారు.

నీహారులో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి నైతిక మద్దతు యివ్వవలసిన అగత్యాన్ని, ఆ తరహా ఉద్యమం ఈ రాష్ట్రంలోను నిర్వహించవలసిన అవసరాన్ని వక్తలు వక్కాణించారు

పోలిస్టువాయులు, తదితరులు "విద్యార్థులు, యువకులు" సమావేశానికి పిలుపు యిచ్చివున్నారు

జయప్రకాశ్ నారాయణ్‌కు స్వాగతం యివ్వడానికి, భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకొనడానికి ఈ సమావేశం ఏర్పాటు అయింది

న్యూఢిల్లీ నవంబర్ 23— భారతీయ లోక్‌దళ్ తన శక్తి యుక్తులను, మొత్తం సాధన సంపత్తిని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వం కిందకు తీసుకువచ్చింది.

ఈ విషయం బి.ఎల్.డి చైర్మన్ శ్రీ చరణ్‌సింగ్ నేడొక ప్రకటనలో తెలిపారు.

జాతీయస్థాయిలో ప్రత్యామ్నాయ నాయకత్వం సమకూర్చడానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సాహసోపేతమైన నిర్ణయం గైకొనాలని. అట్టి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని శ్రీ చరణ్‌సింగ్ శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్‌కు విజ్ఞప్తి చేశారు

'జాతి జీవితంలో నిర్ణయాత్మకమైన ఈ దశలో సాంఘిక ఆర్థిక ఎదిగిన్నకు ఏకైక శక్తివంతమైన సాధనంగా రూపొందడానికి ప్రతి దేశభక్తుడు, ప్రతి రాజకీయ పార్టీ తమకు వ్యక్తిత్వాలను, అస్తిత్వాలను విలీనం చేయాలి" అని శ్రీ చరణ్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ ఏ ఐ, కాంగ్రెసు కుట్రకు వ్యతిరేకంగా వచ్చే ఎన్నికలలో సమర సారథిగా వుండాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సరైన తరుణంలో గైకొన్న నిర్ణయాన్ని హర్షిస్తున్నాము" అని అన్నారు.

ప్రతిపక్షాలలో చీలికవలన, మైనారిటీ ఓట్లు వచ్చిన కాంగ్రెసు పదేపదే అధికారాన్ని హస్తగతం చేసుకొంటున్నదని. "ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీతో చేతులు కలిపి, ఏకపక్ష పరిపాలన సాగించడానికి పెక్కు నియంతృత్వ తత్వాలను కాంగ్రెసు గైకొంటున్నదని విమర్శించారు.

కమ్యూనిస్టుపార్టీ విధానం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం విప్లవ వ్యతిరేక ఉద్యమమని, ప్రపంచ దేశాలలోను, ఇతర దేశాలలోను సామ్రాజ్యవాదుల ప్రపంచ వ్యాప్త ఎదురుదాడిలో భాగమని కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయపడుతున్నది.

ఈ వైఖరి సి పి ఐ. జాతీయ మండలి సమావేశంలో తర్కకు రూపొందించిన రాజకీయ ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నారు

మార్క్సిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీ కూడా "అతివాద అవకాశవాదిధోరణితో" వ్యవహరించి, విప్లవ ప్రతిఘాత శక్తులను బలపరుస్తున్నట్టు సి. పి. ఐ ఆరోపించింది.

ఇందిరాగాంధి ప్రభుత్వస్థానే మరొక ప్రభుత్వం

శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన వున్న ప్రస్తుత ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను సాధించలేదని. ఆ ప్రభుత్వం స్థానే "అతివాద, ప్రజాస్వామ్య శక్తుల ప్రభుత్వం" ఏర్పడాలని కమ్యూనిస్టు పార్టీ కోరింది

ప్రస్తుత పద్ధతికి ప్రత్యామ్నాయం కేరళ తరహా మిశ్రమ ప్రభుత్వాలని కమ్యూనిస్టు పార్టీ మాచించింది.

ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాల భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, నవంబరు 23 — దామాషా పద్ధతినుంచి అభ్యర్థి విజయానికి 50 శాతం ఓటు రావాలన్న ప్రతిపాదిత పరకు పెక్కు ఎన్నికల సంస్కరణలను వివిధ ప్రధాన రాజకీయ పక్షాలు నేడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఏర్పాటు చేసిన ఎన్నికల సంస్కరణల సంఘానికి సూచించాయి

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ దామాషా పద్ధతిని కోరింది. జనసంఘం ఆనుపాత పద్ధతిని ప్రతిపాదించగా ఆరంభం లోకదళ్ ప్రత్యేక పద్ధతిని కోరింది.

నియోజకవర్గానికి ఒక అభ్యర్థిని ఎన్నుకునే ప్రస్తుత పద్ధతిని తమ పార్టీ వ్యతిరేకించడంలేదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ నికింబర్ దత్ చెప్పారు. అయితే వ్యక్తిగతంగా తాను దామాషా పద్ధతిని అభిమానిస్తానని అదు సంఘ ముందు చెప్పారు.

నియోజకవర్గానికి ఒకే అభ్యర్థిని ఎన్నుకునే ప్రస్తుత పద్ధతిని తమ పార్టీ వ్యతిరేకించడంలేదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ నికింబర్ దత్ చెప్పారు. అయితే వ్యక్తిగతంగా తాను దామాషా పద్ధతిని అభిమానిస్తానని అదు సంఘ ముందు చెప్పారు.

దామాషా పద్ధతి ప్రకారం, ఓట్లు వచ్చిన శాతాన్నిబట్టి పార్టీకి సీట్లు లభిస్తాయి జాతీయ పద్ధతికింద అభ్యర్థులు పుంటారు కాని, సీట్లు మాత్రం పొందిన ఓట్లమీద ఆధారపడి వుంటాయి జాతీయలోని అభ్యర్థులలో ఎక్కువ ఓట్లు వచ్చిన వారిని వరుసగా ఎన్నికైనట్టు ప్రకటిస్తారు.

ఫ్రెంచి పద్ధతి ప్రకారం, అభ్యర్థికి 50 శాతం ఓట్లు విధిగా రావాలి. తక్కువ వచ్చినట్టయితే ఎక్కువవచ్చిన మొదటి ఇద్దరికి మళ్ళీ ఎన్నిక జరుగుతుంది

మూడు పార్టీలు సంఘం నందిన ప్రశ్నావళికి జవాబులు పంపినవి. ఆ పార్టీల నాయకులు నేడు సంఘముందు హాజరయ్యారుకూడా.

హైదరాబాద్‌లో ఇందిర ప్రియదర్శిని జవహర్ బాల భవన్ ఆడిటోరియమ్‌కు బేగం అబీదాఅహ్మద్ ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

లైసెన్సుల కుంభకోణం

(1వ పేజీ తరువాయి)

కాలు పేకరించే బాధ్యతను తాపే తీసుకొనగలమని వారు ఆయనకు చెప్పారు

"1972 నవంబర్ 11వ తేదీ, 1972 నవంబర్ 22వ తేదీల మధ్య ఎం. పి ల సంతకాలు సేకరి చడానికి శ్రీ కె వి నాయర్, శ్రీ ఎస్ ఏం విశ్వేతో కలసి శ్రీ తుల్ మోహన్ రామ్, శ్రీ యోగేంద్ర యూలు పార్లమెంటు భవనానికి వెళ్ళారు. శ్రీ విశ్వే, శ్రీ నాయర్‌లు పార్లమెంటు భవనం ముందు నిలుచుగా శ్రీ యూ శ్రీ తుల్ మోహన్‌రామ్‌లు భవనం లోపలికి వెళ్ళారు

"కొంతసేపటికి శ్రీ మోహన్‌రామ్, యూలు తిరిగివచ్చి తాము ఎం. పి. ల సంతకాలు సేకరి చినట్టు చెప్పారు. 1972 నవంబరు 22వ తేదీన ఈ మెమొరాండాన్ని మంత్రికి అందజేయడానికి తీసుకొని వెళ్ళారు. అప్పుడు మంత్రి లేనందువల్ల దానిని శ్రీ ఎస్. కె సింగ్‌కు అందజేశారు.

"మంత్రివద్దకు వెళ్ళినప్పుడు శ్రీతుల్ మోహన్‌రామ్‌తో పాటు శ్రీ కె. వి. నాయర్, శ్రీ ఎస్. ఎం విశ్వేకూడా వున్నారు 23వ తేదీన మంత్రి ఎల్. ఎన్. మిశ్రాను కలుసుకున్న తర్వాత శ్రీ తుల్ మోహన్‌రామ్ శ్రీ కె. వి. నాయర్. శ్రీ ఎస్. ఎం. విశ్వేలను కలుసుకొని ఈ లైసెన్సుల పరిస్థితిని ఎరిశీలించి. దీన్ని త్వరగా పరిష్కరించవలసిందిగా చీఫ్ కంట్రోలరిని మంత్రి ఆదేశించినట్టు చెప్పారు. ఈ మెమొరాండాన్ని 1972 నవంబర్ 24 వ తేదీన మంత్రి శ్రీ మిశ్రా చీఫ్ కంట్రోలరికు ఎంపారు

"ఇది ఇలా వుండగా 1972 ఆగస్టు 28 వ తేదీన చీఫ్ కంట్రోలర్ సంపాదించిన మంత్రి ఈ లైసెన్సుల వ్యవహారాన్ని అక్కడికక్కడే పరిశీలించవలసిందిగా. 1973 జనవరి మొదటి వారంలోనే పుదుచ్చేరికి అదికారు వచ్చారు. ఈ విషయమై పుదుచ్చేరి కంట్రోలరీ నుంచి సమగ్రమైన నివేదిక కోసం నిరీక్షిస్తున్నామని పేర్కొంటూ శ్రీ ఎస్. కె సింగ్‌కు 1973 ఫిబ్రవరి 5 వ తేదీన శ్రీ కె ఎస్ ఆర్. విశ్వే ఒక నివేదిక ఎంపారు ఈ విషయాన్ని అవసరమైతే మంత్రికి తెలియజేయాలని ఆయన కోరారు. (ఆదేరోజున శ్రీమిశ్రా రైల్వేశాఖను స్వీకరించారు. లైసెన్సుల కేసు త్రీమేమే పరిష్కారం కావాలని తాను కోరుతున్నట్టు మిశ్రా ఒక నోట్ పెట్టారు)"

1972 నవంబర్ 17వ తేదీన ఇచ్చిన మెమొరాండంపై 20 మంది ఎం. పి ల సంతకాలను పోస్టరి చేశారన్న ప్రభుత్వ ఎగ్జామినర్ అభిప్రాయాన్ని గురించి ప్రస్తావిస్తూ అభియోగ పత్రంలో ఇలా పేర్కొన్నారు

"శ్రీ భోలానాథ్, శ్రీమతి కమల కుమారి శ్రీ జగన్నాథమిశ్రా శ్రీ ఎస్. పి. యాదవ్, శ్రీ ఎం. జి ఉర్, డాక్టర్ సంకటప్రసాద్, శ్రీమతి సావిత్రిశ్యామ్, శ్రీ చంద్రపాల్ సింగ్, శ్రీ శంభునాథ్ మహమ్మద్ తాహిర్, శ్రీ హరికిశోర్ సింగ్, శ్రీ ఇంద్రజిత్ మల్‌హోత్రా, శ్రీ కిషన్ చందర్‌పాండే, శ్రీ రామస్వరూప్ సంతకాలు శ్రీ యోగేంద్రయూ ప్రభృతులు శ్రీ జమీలుర్‌రెహమాన్, శ్రీ రామశేఖర్ ప్రసాద్ సింగ్‌ల సంతకాలు శ్రీ తుల్ మోహన్‌రామ్ చేతి వ్రాతలోను వున్నాయి

ఈ విషయంలో ప్రభుత్వోద్యోగి అచ్చింతమైన అభిప్రాయం చెప్పలేక పోయారని హోం మంత్రి ఈవరకే ప్రకటించారు.

1974 అక్టోబర్ 14 వ తేదీన శ్రీ యోగేంద్ర యూ ఇల్లు సోదా చేసినప్పుడు 20 మంది ఎం. పి ల పేర్లున్న లోకసభ కోడ్ పేపర్ ఎత్రంపై వున్న సభ్యుల పేర్ల స్టెర్లింగ్ లేదా కలవని కనుగొన్నారు ఈ కాగితంపై వ్రాత శ్రీ యోగేంద్ర యూ చేతి వ్రాతను పోలివున్నదని చేతివ్రాత నిపుణుడు చెప్పారు.

"1972 జూన్ నుంచి 1973 నవంబర్ వరకు శ్రీ తుల్ మోహన్‌రామ్ అయిదు వందల మంది 10 వేల రూపాయలు తీసుకున్నారు. యానామ్, మాహేలకు చెందిన ఎడుగురు వ్యాపారులకు అదనపు లైసెన్సులు తెచ్చే ఉమిత్తం ప్రభుత్వోద్యోగులకు లంతమివ్వడానికి ఆయన ఈ మొత్తం తీసుకున్నారు.

"ఈ విషయంలో ఆ కమంగా డబ్బు సంపాదించడంలో శ్రీ తుల్ మోహన్‌రామ్‌కు శ్రీ గురుబక్షన్ సింగ్ తోడ్పడ్డారు

"1974 అక్టోబర్ 14 వ తేదీన శ్రీ తుల్ మోహన్‌రామ్ ఇల్లు సోదా చేసినప్పుడు శ్రీ విశ్వే పేరు, చిరునామా ఒక పైపున, అయ్యవారు నుంచి తీసుకొన్న 120 వేల రూపాయలలో 70 వేల రూపాయల వివరాలు మరొక పైపున వ్రాసిన కాగితంముక్క కనుగొన్నారు ఈ వ్రాతలన్నీ శ్రీ తుల్ మోహన్‌రామ్ చేతి వ్రాతేనని చేతివ్రాత నిపుణుడు చెప్పారు.

ఇథియోపియాలో 62 మంది మాజీ ఉద్యోగుల కాల్చివేత

ఇద్దరు మాజీ ప్రధానులు, మాజీ ప్రెసిడెంట్ అమాన్ ఆండామ్‌లతోసహా

అడిస్‌అబాబా, నవంబరు 24 — ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ ఎదవీచ్యుతుడైన తర్వాత అధికారాన్ని హస్తగతం చేసుకొన్న సైనిక ప్రభుత్వం చైర్మన్ లెఫ్టినెంట్ జనరల్ అమాన్ ఆండామ్‌తో సహా 62 మంది మాజీ అధికారులను ఇథియోపియా సైనిక పాలకులు కాల్చివేశారు.

ఇలా కాల్చివేయబడిన వారిలో ఇద్దరు మాజీ ప్రధానులు, హెయిలీ సెలాసీ మనుమడు కూడా వున్నారు.

ఎర్రసేలో అల్లర్లను అణచడానికి అయిదువేలమంది సైనికులను పంపడానికి నిరాకరించినందుకు 51 సంవత్సరాల వయస్సుగల లెఫ్టినెంట్ జనరల్ అమాన్ ఆండామ్‌ను గృహనిర్బంధంలో వుంచారు.

ఈ 62 మంది నీ కాల్చివేసినట్టు ఇథియోపియా రేడియో నేటి ఉదయం ప్రకటించింది. కాల్చివేయబడిన వారిలో సెలాసీ మనుమడు రియర్ అడ్మిరల్ ఆలెగ్జాండర్ దెస్టా కూడా వున్నాడు

వీరందరినీ ఎప్పుడు కాల్చివేసినదీ ఆ రేడియో చెప్పలేదు కాని, కర్ఫ్యూ వేళలో గత అర్ధరాత్రి వీరిని కాల్చివేసి వుండవచ్చునని అనుకుంటున్నారు

ఈ 62 మంది మృతదేహాలను దహనం చేశారని ఆ రేడియో చెప్పలేదు.

అవినీతి, ఇతర అరోపణలపై ఖైదులో వున్న 200 మంది మాజీ మంత్రులు, ఉద్యోగులు, రాష్ట్ర గవర్నర్లలో 62మందిని కాల్చివేసినట్టు పేర్కొన్నారు.

అడిస్‌అబాబాలో ప్రేలుళ్ళు

ఇథియోపియా సైనిక ప్రభుత్వం చైర్మన్‌ను అధికారంలో వున్న మిలిటరీ కౌన్సిల్ గతరాత్రి తొలగించిన తర్వాత నగరంలో మరణపాకుల కాల్పులు, బేతి బాంబుల ప్రేలుళ్ళు విజృంభించాయి.

సైనికుల మధ్య పోరాటం

అడిస్ అబాబా పశ్చిమ శివారులోని లెఫ్టినెంట్ జనరల్ అమాన్ ఆండామ్ ఇంటి సమీపంలో ప్రత్యర్థి వర్గాలకు చెందిన సాయుధ దళాలమధ్య పోరాటం జరిగింది

బ్యాంకులకు ఒకే ఒక ట్రేడ్ యూనియన్

(1 వ పేజీ తరువాయి)

ప్రతి జాతీయ బ్యాంకు హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయాన్ని నెలకొల్పాలని అన్నారు.

ప్రైవేట్‌బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలను విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కర్నూలు ఎట్టణాలలో నెలకొల్పాలని. బ్యాంకింగ్ వ్యవహారాలనువిర్వహించేందుకు రాష్ట్ర స్థాయిలో సంఘా సంఘాన్ని నెలకొల్పవలసిన అవసరంవుందని అయన అన్నారు

ఆంధ్ర బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ ఎం. సుబ్బారావు, శ్రీ ఎస్.డి. పరీక్షకర్ శ్రీ పి. లక్ష్మీనరసయ్య, శ్రీ బి. వి. రంగారావు, జాతీయసభ్యులు డాక్టర్ కె రంగారావు శ్రీ ఎం. జి. మలకర్జీ శ్రీ పి. ఎస్. మూర్తి శ్రీ హరిపిరిల్ ప్రసంగించారు

విజయవాడ బ్యాంకు ఏజెంటు శ్రీ బి రంగారావు ఎలువుడు పెద్దలవద్దనుంచి వచ్చిన సందేశాలను చదివారు.

తొలుత కృష్ణాజిల్లా రీజనల్ మేనేజరు శ్రీ బి. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు. సంఘ కార్యదర్శి శ్రీ జి. ఎం. గాంధి వందన సమర్పణ చేశారు.

డిసెంబరు 12 నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు

హైదరాబాదు, నవంబరు 23— డిసెంబరు 1974 లో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష (థియరీ) రాష్ట్ర వ్యాప్తంగా 12 వ తేదీనుంచి ప్రారంభమవుతుందని అధికారికంగా ప్రకటించారు.

కాంగ్రెసులో మరొక చీలికకోసం కమ్యూనిస్టు అనుకూలుర ప్రయత్నాలు

పార్టీలో కొందరిపై 60 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబర్ 23— "కొందరు కమ్యూనిస్టుపార్టీ అనుకూలురైన పార్లమెంటు సభ్యులు" కార్యకలాపాలను 60 మందికి పైగా కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నేడు ఖండిస్తూ, కాంగ్రెసులో మరొక చీలికకు వారు ప్రయత్నిస్తున్నట్టు ఆరోపించారు.

ప్రధాని ఇందిరా గాంధి, కాంగ్రెసు నాయకత్వాన్ని సమర్థిస్తున్న ఏకైక ప్రతిపక్షంగా ఈ వర్గం వ్యవహరించడాన్ని తాము ఇకపంత మాత్రం సహించమని, వారన్నవంగా మొత్తం పార్టీ శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని సమర్థిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినదని ఆ పార్లమెంటు సభ్యులు పేర్కొన్నారు

"అల్పాతి అల్పసంఖ్యలో వున్న ఈ వర్గం "పాత్ర గురించి పాత్రలో" ఒకే రంగంగా, స్వేచ్ఛగా, నిర్మొహమాటంగా" చర్చ జరగాలని కోరారు

"ఈ వర్గం కార్యకలాపాలను "చర్చించి దానికి సమాధానమయిన పార్లమెంటు సభ్యులలో శ్రీ కృష్ణకాంత్, శ్రీ ఎం.జి తులర్జీ, శ్రీ ఎన్ ఎస్ కైలాస్ శ్రీ డి.ఎన్ తివారీ శ్రీ రామగోపాలరెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రభృతులున్నారు.

ఈవర్గం కాంగ్రెసు పార్టీకి తాము మాత్రమే ప్రతినిధులమనే రీతిలో వ్యవహరిస్తున్నదని. కాంగ్రెసులో ఎవరు వుండాలి లేదా ఎవరు పోవాలి అనే నిర్ణయాధికారం కూడా తమకు వున్నట్టు గా చెలామణి అవుతున్నదని 60 మంది కాంగ్రెసు ఎం పి లు విమర్శించారు

కొందరిపట్ల "నాలుగయిదు కమ్యూనిస్టు లేదా కమ్యూనిస్టు అనుకూల ఎత్తికలు" ప్రత్యేకమైన పైఖరిని అనుసరిస్తూ సీనియర్ కాంగ్రెసు నాయకులను విమర్శించడం గురించి కూడా 60మంది కాంగ్రెసుఎం పి ల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.

ఈ ఎత్తికల ఆరిక వనరుల విషయంలోను, కమ్యూనిస్టు అనుకూలురైన పార్లమెంటు సభ్యుల కార్యకలాపాలకు అవసరమైన వనరుల విషయంలోను విస్మయాత్మక దృష్టిని వ్యక్తపరిచారు.

కాంగ్రెసుపార్టీలో పరిపాలన స్థాయిలో కీలకమైన స్థానాలను ఆక్రమించుకోనడానికి ఈ వర్గం ఒక నిర్దిష్టమైన పథకం ప్రకారం పనిచేస్తున్నదని ఆరోపించారు.

అన్యాశ్యులతో ఈ వర్గానికివున్న అనుబంధం దృష్ట్యా ఈవర్గం కార్యకలాపాలు పార్టీకి తీవ్ర ప్రమాదకరంగా పరిణమించాయని విమర్శించారు.

సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గౌరవార్థం శ్రీ చంద్రశేఖర్ యిచ్చిన విందుకు హాజరయిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులను వీరు విమర్శిస్తూ కొందరు అతివాద కాంగ్రెసు ఎం. పి లు చేసిన ప్రకటన ఎర్రపసాసంగా నేడు ఈ పార్లమెంటు సభ్యులు తిరిగి వచ్చేవారంలో సమావేశమవుతారు

బైలదిల్లా నుంచి కాకినాడ రవాణా తాత్కాలికంగా రద్దు

రైలుమార్గంపై రాతిబండలపల్ల

పిఠాపురం నవంబరు 24—అగ్నేయ రైల్వేలో బైలదిల్లా—కిరుసేలీ మార్గంలో కాకినాడ రవాణా రద్దు చేయడంవల్ల రైల్వేకు సుమారు 125 లక్షల రూపాయలు నష్టం రావచ్చునని రైల్వే వర్గాలు తెలియజేశాయి.

వాలేరు డివిజన్‌లోని తైయెడ—కిరలింగివరం స్టేషన్ల మధ్య రైలుమార్గంపై గత నాలుగు వారాలలో మూడు పెద్ద రాతిబండలు పడడంవల్ల ఎన్నిండు రోజుల పాటు కాకినాడ రవాణా పూర్తిగా స్తంభించిపోయింది.

అడ్డంకుల

అఖిల భారత పాప్యులారిటీ పోటీ

సూపర్‌బహుమతులు 21 మొదటి బహుమతి: ఒక రాజదూత్ మోటార్ సైకిల్ లేదా మొత్తంగలసమానా రెలిషన్ సెట్టు. 2 వ బహుమతి: ఒక టేపు రికార్డరు లేక ఆడియోటెక్ కెమెరా. 3వ బహుమతి: (100) డోయో జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వర్లు ట్రాన్సిస్టరు వెల:రు.290/-లో సగం ధర. ప్రమోటర్ల నిర్ణయం భాయిమైనది.

8	5	10
11	7	3
4	9	8

ఎంట్రీ ఫీజు లేదు: తెల్లకాగితంపై పై వివరముగా తొమ్మిది బాక్సు గుర్తులను చేసి. 4 (నాలుగు) నుంచి 12 (పన్నెండు) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా, అలాగే మూలగా ఎటుకూడినా మొత్తం 24 (ఇరవైనాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై బాక్సు గుర్తులను పూరించాలి. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. పరితములకొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ: 14-12-74 ఫలితం తేదీ: 15-12-74

Director PLATO AGENCIES (AJ-24) P.O. Box No. 1171, Delhi-6

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

ప్రజాపనుల విభాగము పి డబ్ల్యు. డి.

ధవళేశ్వరము సర్కిల్, ధవళేశ్వరము

టెండరు నోటీసు

ఈ దిగువ సుంపహరించిన పనులకు పీర్డు టెండరు ఎన్లిస్టు కాంట్రాక్టర్లు డిపార్టుమెంటులో 1.2 మరియు 3 వ తరగతులలో డి. టి. నెం. 1017 లో 10-7-67 ప్రకారము రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్ల నుండి మాత్రము మరియు ప్రసిద్ధి చెందిన సంస్థల (Reputed Firms) నుండి సూపరింటెండింగు ఇంజనీరు ధవళేశ్వరము సర్కిల్ వారిచే వారి కార్యాలయమునందు తేది. 13-12-74 తేదీన పాయింటు కాలము 3.00 గంటల వరకు తీసుకొనబడి అదేరోజున 4.00 గంటలకు కంట్రాక్టర్లు లేక వారిచే నియమితులైన ఏజంట్లు సమక్షమున తెరువబడును. కాంట్రాక్టు లంపసమ్ ఎద్దతిలో వుండును. ప్రతి పనికి టెండరు షెడ్యూల్సు ఆంధ్ర పబ్లిక్ వర్క్సుటాక్సులో సహా రూ॥ 10-40 అగును. టెండరు షెడ్యూల్సుకొరకు దరఖాస్తులు 5-12-74 లోగా పై ఆఫీసుకు చేరవలెను. టెండరు షెడ్యూల్సు 9-12-74 నుండి 13-12-74 వరకు పై ఆఫీసులో విక్రయించబడును. పని పూర్తి చేయుటకు కాలపరిమితి నెలలోజులుగా నిర్ణయింపబడినది.

క్ర.నెం.	పనిపేరు	దరావత్తు సొమ్ము
I	ఏలూరుకాల్వకి కి.మీ. 15.691 నుండి 19.015 వరకు (మై 9/6 నుండి 12/3 వరకు) స్పెషల్ రిపేర్సు	
1	డిటో కి.మీ. 15.691 నుండి 16.495 వరకు	850
2	డిటో కి.మీ. 16.495 నుండి 17.300 వరకు	840
3	డిటో కి.మీ. 17.300 నుండి 18.105 వరకు	770
4	డిటో కి.మీ. 18.105 నుండి 18.909 వరకు	720
5.	డిటో కి.మీ. 18.909 నుండి 19.915 వరకు	920
II	ఏలూరు కాల్వ కి.మీ. 19.915 నుండి 27.374 వరకు (మై 12/3 నుండి 17.041 వరకు) స్పెషల్ రిపేర్సు	
1	డిటో కి.మీ. 19.915 నుండి 20.921 వరకు	930
2	డిటో కి.మీ. 20.921 నుండి 21.726 వరకు	610
3	డిటో కి.మీ. 21.726 నుండి 22.530 వరకు	670
4	డిటో కి.మీ. 22.530 నుండి 23.335 వరకు	690
5	డిటో కి.మీ. 23.335 నుండి 24.140 వరకు	720
6	డిటో కి.మీ. 24.140 నుండి 24.944 వరకు	780
7	డిటో కి.మీ. 24.944 నుండి 25.749 వరకు	680
8	డిటో కి.మీ. 25.749 నుండి 26.553 వరకు	570
9	డిటో కి.మీ. 26.553 నుండి 27.374 వరకు	560
III	ఏలూరుకాల్వ కి.మీ. 27.374 నుండి 34.500 వరకు (మై 17/0 47 నుండి 21.3.330 వరకు) స్పెషల్ రిపేర్సు)	
1	డిటో కి.మీ. 27.374 నుండి 28.163 వరకు	1190
2	డిటో కి.మీ. 28.163 నుండి 28.967 వరకు	790
3	డిటో కి.మీ. 28.967 నుండి 29.772 వరకు	770
4	డిటో కి.మీ. 29.772 నుండి 31.381 వరకు	860
5.	డిటో కి.మీ. 31.381 నుండి 32.091 వరకు	830
6.	డిటో కి.మీ. 32.091 నుండి 34.500 వరకు	900
IV	ఏలూరుకాల్వ కి.మీ. 34.500 నుండి 41.179 వరకు(మై 21.3.330 నుండి 25/4-264 వరకు) స్పెషల్ రిపేర్సు	
1.	డిటో కి.మీ. 34.500 నుండి 36.210 వరకు	850
2.	డిటో కి.మీ. 36.210 నుండి 37.819 వరకు	1080
3.	డిటో కి.మీ. 37.819 నుండి 39.423 వరకు	800
4.	డిటో కి.మీ. 39.428 నుండి 41.119 వరకు	1000
V.	ఏలూరు కాల్వ కి.మీ. 41.119 నుండి 46.671 వరకు (మై 25-4-264 నుండి 29/ వరకు) స్పెషల్ రిపేర్సు.	
1.	డిటో కి.మీ. 41.119 నుండి 42.647 వరకు	880
2.	డిటో కి.మీ. 42.647 నుండి 44.257 వరకు	1030
3.	డిటో కి.మీ. 44.257 నుండి 45.867 వరకు	1010
4.	డిటో కి.మీ. 45.867 నుండి 46.671 వరకు	610
VI.	ఏలూరు కాల్వ కి.మీ. 46.671 నుండి 52.827 వరకు (మై 29/0 నుండి 32-6-396 వరకు) స్పెషల్ రిపేర్సు.	
1.	డిటో కి.మీ. 46.671 నుండి 47.475 వరకు	820
2.	డిటో కి.మీ. 47.475 నుండి 48.280 వరకు	900
3	డిటో కి.మీ. 48.280 నుండి 49.084 వరకు	830
4.	డిటో కి.మీ. 49.084 నుండి 49.890 వరకు	730
5.	డిటో కి.మీ. 49.890 నుండి 50.895 వరకు	930
6	డిటో కి.మీ. 50.895 నుండి 51.499 వరకు	900
7.	డిటో కి.మీ. 51.499 నుండి 52.102 వరకు	1000
8.	డిటో కి.మీ. 52.102 నుండి 52.827 వరకు	850

3. టెండరు ఫారములు పైనుదహరించిన కాలములో కార్యాలయము పనిచేయు దినములందు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును

4. టెండరు ఫారములు కావలసినవారు పైనుదహరించిన పైకమును గోదావరి వెస్టరన్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నిజాంపేట వారిపేర గవర్నమెంటు ట్రజరీలో 882 Cash remittences ఖాతాకు జమ కట్టించి దాని తేక గోదావరి హెడ్ వర్క్సు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధవళేశ్వరము వారి ఆఫీసులో సమర్పించి రూజువులో సొమ్ము చెల్లించి, సదరు సొమ్ము దాఖలు (ట్రజరీ చలానా గాని, గోదావరి హెడ్ వర్క్సు డివిజను రసీదుగాని ఇండెంటు ఫారముల కొరకు సూపరింటెండింగు ఇంజనీరు వారికి ఎంపించే దరఖాస్తులో జతపరచవలెను. సదరు చెల్లించిన పైకము వెనుకటి పరిస్థితులలో దీనిని వాపసు ఇవ్వబడదు

5) పై డిటు ఫారములు స్వయముగా కంట్రాక్టరుగాని వారిచే నియమితులయిన ఏజెంట్లుగాని తీసుకొనవలెను. అట్లాగ పోస్టులోనుండి పొందగోరువారు అదనముగా రూ. 4/- పై బాకాకు జమకట్టి చలానా పంపవలెను. టెండరు ఫారములు పోస్టులో అలస్యము అయినందుగాని లేక అందకపోయినందుగాని లేదా దిగువ సంతకందారు బాధ్యత వహించరు

6) టెండర్లు డిపార్టుమెంటువారిచే సప్లై చేయబడిన టెండరు ఫారములలో మాత్రమే వ్రాసి సీలుచేసిన కవర్లలో పెట్టి పై "టెండరు" అని వ్రాయవలెను.

7) 6 వ క్లాజు పరకారము లోబడి మరియు ప్రకటన ఫారమ్సు సొమ్ము దాఖలు రసీదులు జతపరచినట్టి టెండర్లు నిరాకరింపబడును.

8) సూపరింటెండింగ్ ఇంజనీరు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ధవళేశ్వరం సర్కిల్ వారికి ప్రత్యేకమైన టెండరు లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హక్కు కలదు.

(సం) పిడి. హనుమంత రెడ్డి,

సూపరింటెండింగు ఇంజనీరు P. W. D.

ధవళేశ్వరము సర్కిల్, ధవళేశ్వరము.

ప్రొద్దుటూరు వరద బాధితులకు రు. 20 వేలు తాత్కాలిక సహాయం

జిల్లా అధికారులచే మంజూరు

కడప, నవంబర్ 24— ప్రొద్దుటూరు పట్టణంలోని 452 మంది వరద బాధితులకు ఇట్లు నిర్మించుకొనడానికై విడివిడిగా వంద రూపాయలనుండి 20 రూపాయల వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు క్రింద 20,380 రూపాయల మొత్తాన్ని జిల్లా అధికారులు ఇటీవల మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని ప్రొద్దుటూరు తహసీల్దారు వంచి పెడతారు. ఇటీవల ప్రొద్దుటూరు పట్టణంలో తునిసిన ధారవర్షాల వలితంగా అక్కడి పల్లపు ప్రాంతాలలోని పెక్కు పూరిగుడిసెలు, మట్టిమిద్దెలు పూర్తిగాను, పాక్షికంగాను దెబ్బతినిపోయాయి.

రైతులకు 132 లక్షల పెట్టుబడి ఋణాలు

కడప జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు రైతులకు ఖరీఫ్ పంటల కాలంలో 132 లక్షల మేరకు అడ్వాన్సు ఋణాలు ఇచ్చినట్లు బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. శేషారెడ్డి ఇటీవల ఇక్కడ తెలియజేశారు. ఈ పంటల కాలంలో రైతులకు 125 లక్షల మేరకు అడ్వాన్సు ఋణాలు ఇవ్వాలని బ్యాంకు మొదట్లో నిర్ణయించిందని ఆయన చెప్పారు. పన్నుకాని రైతుల అభివృద్ధి ఎత్తకం క్రింద చిన్నతరహా రైతులకు వివిధ ప్రాథమిక సహకార సంస్థలద్వారా సుమారు కోటి రూపాయల మేరకు వ్యవసాయ ఋణాలను పంపిణీచేయడం జరిగిందని అన్నారు. ఈ వ్యవసాయ ఋణాలలోపాటు గొర్రెల పెంపకం కేంద్రాలకు 31 లక్షలు, పాడి ఎకరువు లు. ఎద్దులను కొనుక్కోడానికై 30 వేల ఋణాలు ఇచ్చిందని శ్రీ శేషారెడ్డి పేర్కొన్నారు.

రైతులకు మామూలు వ్యవసాయ పనుల క్రింద 35లక్షల రూపాయల మొత్తాన్ని యిచ్చిందని అన్నారు.

రాబోయే పంటల కాలంలో కూడా జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు రైతులకు సుమారు 50 లక్షల రూపాయల మొత్తాన్ని ఋణాలరూపంలో పంపిణీచేసే ఉద్దేశంలో వున్నదని. ఈ మొత్తంలో ఎద్దుల కొనుగోలు నిమిత్తం ప్రత్యేకించబడిన 1.50 లక్షలు. గొర్రెల పెంపకం కేంద్రాలు. గొర్రెలను జరీదు చేయడానికి ప్రత్యేకించిన మూడు లక్షలు వున్నాయని ఆయన చెప్పారు.

జమ్మలమడుగు, బద్వేల్ ఎట్లుణాలలో బ్యాంకు శాఖలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పార్లమెంటరీ సంస్థలను విచ్ఛిన్నంచేసే ధోరణులు

కాంగ్రెసువాదులకు శ్రీ రంగారెడ్డి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, నవంబరు 24— స్పష్టంగా ఎన్నికైన లెజిస్లేచర్ వంటి పార్లమెంటరీ సంస్థలు సరిగా పనిచేయకుండా విచ్ఛిన్నం చేయడానికి పెడుగుతున్న ధోరణులను గమనించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి కాంగ్రెసువాదులను హెచ్చరించారు.

నిన్న ఇక్కడ సమావేశమైన కొత్తగా ఏర్పాటుచేసిన అద్దంకి జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుల సమ్మేళనంలో ప్రసంగిస్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆ శక్తులు ఏ పైపునుంచి వచ్చినప్పటికీ వాటిని ఎదుర్కోవాలని ఆయన ఉద్బోధించారు

స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించింది భారత జాతీయ కాంగ్రెసు. దేశస్వాతంత్ర్య సాధనకు ప్రజలు త్యాగం చేసేటట్టు చేసింది కాంగ్రెసు. అందువల్ల దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం ఎరి రక్షణకు ఆ గిరిగాన ఉండడం ప్రతి కాంగ్రెసువాది విధి. ప్రజాక్షేమంకోసం ఈపని చేయాలని శ్రీరంగారెడ్డి చెప్పారు.

అన్ని స్థాయిలలోను కాంగ్రెసువాదులు సమస్యలను చేపట్టి, వాటి పరిష్కారంలో తోడ్పడాలి. ఆ విధంగా వారు ప్రజలలో దగ్గర సంబంధాలు పెట్టుకోవాలని మంత్రి అన్నారు.

అవినీతి పెరుగుదల, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల అరికట్టే విషయం గురించి మాట్లాడాలన్ని ప్రస్తావించి. బ్లాక్ మార్కెటింగ్, దొంగసిల్వులు కట్టి అరికట్టడానికి నిర్భయంగా వాటిని బయటపెటాలని ఆయన కోరారు. కొత్తగా ఏర్పాటుచేసిన జిల్లా అభివృద్ధికి సమన్వయంగా కృషిచేయాలని ఆయన కాంగ్రెసువాదులను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం చేర్పించిన తరువాత కడపసం రెండు నెలలలో పల్ల సమితి కాంగ్రెసు కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని సమస్య ఎరి పక్షారంలో ప్రభుత్వ, సంస్థల స్థాయిలో తమ పూర్తి సహకారం సమ్మసి ఇస్తామని శ్రీ రంగారెడ్డి హామీ ఇచ్చారు.

కొత్తగూడెంనుంచి కొచ్చినకు బియ్యం ఎగుమతి

గని కార్మికుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, నవంబరు 24—1200 టన్నుల సన్నబియ్యం కొత్తగూడెం ఆహార వాణిజ్య సంస్థ గిడ్డంగినుంచి కొచ్చిన్‌కు ఎగుమతి అవుతున్నాయి. ఇప్పటికే నాలుగు వ్యాగన్లలో సరుకు లోడ్‌చేసి. కొత్తగూడెం రెవిన్యూస్టేషన్‌నుంచి ఎగుమతికి సిద్ధంగా వున్నాయి ఇంక ఆ గిడ్డంగిలో 40 టన్నుల బియ్యం మాత్రం వుంటాయి.

గిడ్డంగినిండా సరుకు కిల్వ వుండగానే కొత్తగూడెం గనుల ప్రాంతం, పాల్వంచ థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రాంతంలోని 1.5 లక్షల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇక్కడి కుటుంబానికి నాలుగు కిలోల బియ్యం మాత్రం ఇస్తున్నారు. గిరిజన ప్రాంతాలలోని ప్రజలకు కొద్దులుఇవ్వలేదు. పైగా ఇప్పుడు కొత్తగూడెం కాలూకాలో 800 టన్నుల వాన్యాన్ని ప్రభుత్వం పేరరించబోతున్నది

కార్మిక సంఘం హెచ్చరిక

ద్వివిధ కమిటీ సిఫారసులను అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం నవంబరు 15వ తేదీ లోపల ప్రకటి చనందున సుమారు 40 వేలమంది సింగరేణి గని కార్మికులు వచ్చే 25, 26 తేదీలలో 48 గంటల సమ్మె చేయబోతున్నారని కాంగ్రెసు గని కార్మికుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె శ్రీనివాసన్ నిన్న తెలియజేశారు. డిసెంబరు తొమ్మిదవ తేదీనుంచి నిరవధిక సమ్మె చేస్తారని కూడా ఆయన చెప్పారు.

నెల్లూరులో బియ్యం అక్రమ రవాణా నిరోధం

హైదరాబాద్, నవంబర్ 24— నెల్లూరు నుంచి తమిళనాడుకు ఇనుపబ్బాలలో అక్రమంగా రవాణా అవుతున్న ఎనిమిదిన్నర క్వింటాల్స్ బియ్యం పట్టుబడింది.

విజిలెన్స్ పోలీస్ అధికారులు దాడిజరిపిన 37 డబ్బాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం పేరుతో సరకు రవాణా అవుతున్నది.

పట్టుబడిన సరకుల విలువ 2,400 రూపాయలు. కేరళకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు

మైనర్‌ఇరిగేషన్‌కు 4.5 లక్షలు

విశాఖపట్నం పరిషత్ సమావేశంలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 24— జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పనులు మెరుగుపరచడానికి గ్రాంటుగా ఇచ్చిన 4.5 లక్షల రూపాయలను అన్ని పంచాయతీలకు పంచిపెట్టడం జరుగుతుందని పరిషత్ చైర్మన్ శ్రీ ఆర్. సీతారామరాజు చెప్పారు. నిన్న ఇక్కడ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ చైర్మన్ ఈ విషయం తెలియజేశారు

కార్యనిర్వాహక అధికారి శ్రీ టి. సత్యనారాయణ ప్రసంగిస్తూ, బియ్యం, ఉక్కెరవంటి ఇతర నిత్యావసర వస్తువులు ప్రతి నెలా గ్రామీణ ప్రజలకు సప్లయి అయ్యేటట్టు చూడవలసిందని కలెక్టరును కోరారు.

కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ నూర్యనారాయణ రాజు, శ్రీ అప్పుడుదొర మాట్లాడుతూ, దుర్భిక్ష నివారణ పనులు ప్రారంభించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో తక్షణం సహాయ కార్యక్రమం చేపట్టాలని కోరారు పెద్ద మొత్తాలలో బియ్యం ఇతర నిత్యావసర వస్తువులు సప్లయిచేయాలని కూడా వారు కోరారు.

గజపతినగరం సమితి అధ్యక్షుడు శ్రీటి సన్యాసినాయుడుకూడా ప్రసంగించారు. దేవదాయ శాఖమంత్రి రాజా సాగి సూర్యనారాయణరాజు సభలో పాల్గొన్నారు.

సభలు-సమావేశాలు

హైదరాబాద్, నవంబర్ 24— కొత్త జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి కె. హోమకు స్వాగతం చెప్పడానికి ఈ నెల 25 వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు పికిందరాబాదులో మహబూబ్ కాలేజి హైస్కూలులో ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలంగాణా టీచర్స్ యూనియన్ నగర శాఖ కార్యదర్శి శ్రీ వై. వి. రాధాకృష్ణమూర్తి తెలుపుతున్నారు

పేదరైతులకు సహాయసహకారాలు

మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి విజ్ఞప్తి

శ్రీకాకుళం, నవంబరు 24— దాదాంగి సమీపాన చెందిన పల్లేరు గ్రామంలో ఇటీవల జరిగిన ఒక సమావేశంలో పరిధిలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పశుసంవర్ధక శాఖల మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ పేద రైతులకు అధికారులు జాతీయమైన బ్యాంకులు తోడ్పడాలని అన్నారు.

ఆయన, కూనయపలస గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర కోఆపరేటివ్ ల్యాండ్ కాలనైజేషన్ సొసైటీలో సభ్యులుగా వున్న పల్లేరు గ్రామం హరిజనులకు 10 ఇంటి దుక్కి చెద్దలను 10 ఇంటి పాడిఎకువులను ఎంచిపెట్టారు. కోటిపల్లి గొర్రెల కాపరులకు 12 యూనిట్లు గొర్రెలను ఎంపికచేశారు.

రైతులకు ఇవ్వబడిన 20 ఎకరాల బంజరు భూములలో గొట్టపు బావులు త్రవ్వించాలని స్థానిక రైతు శ్రీ దువ్వన్న మంత్రికి విజ్ఞప్తిచేశారు.

తీసుకున్న ఋణాలు వాయిదాల ప్రకారం సకాలంలో చెల్లించాలని జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ టి. రామచంద్రరావు రైతులకు చెప్పారు.

పరకాల సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ కె ఎస్ శర్మ అధ్యక్షత వహించారు.

తరువాత మంత్రి శ్రీ వెంకట్రామరెడ్డి బొబ్బిలికి వెళ్ళారు.

పేట్ బ్యాంకు పార్వతీపురం శాఖ ఎకౌంటు శ్రీ వి. వి. ఎస్. శర్మ బిలేకుంటలో మాట్లాడుతూ 180 మంది రైతులకు తమ బ్యాంకు పొలాలు బాగుచేసుకొనడానికి 90 వేల రూపాయల మొత్తాన్ని ఋణ రూపంలో సహాయం చేసిందని 50 మందికి పైర్లు వేసుకొనడానికై విడివిడిగా 200 రూపాయల చొప్పున అప్పులు ఇచ్చిందని అన్నారు.

గ్రామీణ అభివృద్ధి, పశు సంవర్ధక శాఖల డిప్యూటీ సెక్రటరీ శ్రీ వి. వి. రామారావు పాడి పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఇక్స్కిల్ డైరెక్టర్ శ్రీ పి. సంజీవరెడ్డి, పశు సంవర్ధకశాఖ అధికారులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. రామచంద్రరావు మంత్రివెంట వున్నారు.

మంత్రి శ్రీ వెంకట్రామరెడ్డి దాడంగిలో పశువుల ఆసుపత్రిని, రామభద్రాపురంలో పాల శీతలీకరణ కేంద్రాన్ని సందర్శించారు.

తరువాత దాడంగిలో జరిగిన సభలో మాట్లాడారు. పార్వతీపురం సమితికిచెందిన మాల్కొండ పుట్టి గ్రామంలో వాగావళి నదిపై 1 కోటి 13 వేల ఐదు వందల రూపాయల ఖర్చులో నిర్మించిన అన్నవూర్ల కోఆపరేటివ్ లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తకాలువ మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అమదాలవలస లోని పశువుల గ్రామం కేంద్రాన్ని సందర్శించారు.

మంత్రి శ్రీ వెంకట్రామరెడ్డి అరసవల్లిలో నిర్మాణ దశలో వున్న సెమిన్ బ్యాంకు భవనాన్ని, శ్రీకాకుళంలో నిర్మాణ దశలో వున్న జిల్లా పశువుల ఆసుపత్రి భవనాన్ని సందర్శించారు.

గోపాలపురంలోని సన్నకారు రైతులకు ఎనిమిది వేల రూపాయలు విలువచేసే ఎనిమిది పాడి పశువులను పంచిపెట్టారు.

అద్దంకివద్ద గుండ్లకమ్మ నదికి త్వరలోనే వంతెన

—మంత్రి శ్రీ రంగారెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, నవంబరు 24— అద్దంకి సమీపాన గుండ్లకమ్మ నదిమీద త్వరలోనే వంతెనను నిర్మించేయగలమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి చెప్పారు. అద్దంకిలో ప్రకాశం ప్రభుత్వ జూనియరు కాలేజి ప్రారంభోత్సవసభలో హామీ ఇచ్చారు

వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు లేకపోతే నాగార్జునసాగరు ప్రాజెక్టుకాల్వలు, వంతెనల నిర్మాణం ఎత్తకాలలో అయినా చేస్తాం. దీనిని నిర్మించగలమని శ్రీరంగారెడ్డి గట్టిగా చెప్పారు.

నెల్లూరు జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ నలమోతు చెంచురామానాయుడు అధ్యక్షత వహించారు

శాసనసభ్యులు శ్రీ దాసరి ప్రకాశం, శ్రీ ఆరేటి కోటయ్య ప్రసంగించారు. వందయతీ సర్పంచ్ శ్రీ నర్రా శ్రీరామమూర్తి వందన సమర్పణం చేశారు.

ప్రారంభోత్సవాలు

శ్రీ పిడతల రంగారెడ్డి అద్దంకి సమీపాన మణికేశ్వరంలో రు. 46 వేల కర్చుతో ఎత్తకంకింపు నిర్మించిన సమితి ప్రాథమిక వాతశాల భవనానికి, రు. 21 వేల ఖర్చులో నిర్మించిన వందయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నలమోతు చెంచురామానాయుడు అధ్యక్షత వహించారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. సీతారామయ్య, శాసనసభ్యులు శ్రీ దాసరి ప్రకాశం, ప్రకాశంజిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. భాస్కరరెడ్డి సభలో ప్రసంగించారు. కొరిసిపాడు సమితి అధ్యక్షులు శ్రీ మారెడ్డి రామచంద్రారెడ్డి తొలుత స్వాగతం పలికారు. వందయతీ సర్పంచ్ శ్రీ మారెడ్డి వెంకటరెడ్డి అభివందనలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసినది.

సమితి సమావేశం

ప్రకాశం జిల్లా కొరిసిపాడు వందయతీ సమితి సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ సమితికి క్లస్టర్ స్కీము కింద మంజూరు చేసిన 24 గ్రామాలకు రు. 23 లక్షలను వెంటనే విడుదల చేయించగలమని వాగ్దానం చేశారు

సమావేశంలో జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నలమోతు చెంచు రామానాయుడు, శాసన సభ్యులు శ్రీ దాసరి ప్రకాశం, శ్రీ ఆరేటి కోటయ్య మద్దిపాడు సమితి అధ్యక్షులు శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. భాస్కరరెడ్డి ప్రసంగించారు. సమితి అధ్యక్షులు శ్రీ మారెడ్డి రామచంద్రారెడ్డి స్వాగతం పలికారు.

హరిజన వాడ

స్థానిక హరిజన కాలనీని శ్రీ పిడతల రంగారెడ్డి సందర్శించి వరద బాధితుల సహాయ నిధులతో నిర్మించిన ఈ కాలనీ నిజాలమైన ఆవరణలో చక్కగా వున్నదని ప్రశంసించారు.

శ్రీ దండు రామకృష్ణారెడ్డి మంత్రికి స్వాగతం పలుకుతూ కాలనీలో ఇండ్ల కప్పులు గాలికి కొట్టుకొనిపోయే స్థితిలో వున్నాయని. వాటికి కొత్తగా కప్పులు వేయించవలెనని కోరారు.

మేరమిట్టలో రు. 80 వేల ఖర్చుతో నిర్మించవలసిన యూరం వెంకట సుబ్బారెడ్డి సమితి అప్పర్ ప్రాథమిక పాఠశాల భవనానికి మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి శంకుస్థాపనచేశారు. భవన నిర్మాణానికి స్థానిక ప్రముఖులు శ్రీ పై. చినపోలిరెడ్డి రు. 40 వేలు విరాళం ఇచ్చారు. వందయతీ సర్పంచ్ శ్రీ యూరం వెంకట రామిరెడ్డి స్వాగతం పలికారు

మద్దిపాడు సమితి

ప్రకాశం జిల్లా మద్దిపాడు వందయతీ సమితి సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడారు.

సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి అధ్యక్షత వహించగా గుండ్లకమ్మ-మూసీ నదుల మధ్య ప్రాంతం కేవలం వర్షాధారమైనదని, వీటికి సాగరునీరు పారించే కార్యక్రమాలను చేపట్టవలెనని, మెంట బావులలో నేద్యం చేస్తున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని వలెనని కోరారు.

శాసనసభ్యులు శ్రీ ఆరేటి కోటయ్య, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నలమోతు చెంచురామానాయుడు, శ్రీ గుర్నావల్లి అదినారాయణ, మొదలగువారు సమితిలోని పరిస్థితులను విపులీకరించారు.

గ్రంథాలయం

మద్దిపాడులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో లాల్‌బహదూర్ గ్రంథాలయానికి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ గ్రంథాలయ భవనాన్ని రు. 30 వేల సొంత ధనంతో మద్దిపాడు వందయతీ సర్పంచ్ శ్రీ ఆరె రామయ్య నిర్మించి ప్రభుత్వానికి స్వాధీనంచేశారు.

ఈ సందర్భంగా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సి. గోపాలకృష్ణ మాట్లాడుతూ కాలేజీ భవనాలు మరమ్మతులేక శిథిలావస్థలో వున్నాయని. ఏ రోజున కూలిపోతాయోనన్న భయంతో వున్నామని, తక్షణమే మరమ్మతులు చేయించవలెనని కోరారు.

సమితి అధ్యక్షులు శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి స్వాగతం పలికారు. ఎం. పి. శ్రీ వి. సి. శేషారావు, శాసన సభ్యులు శ్రీ ఆరేటి కోటయ్య ప్రభృతులు సమావేశంలో మాట్లాడారు.

మంత్రి శ్రీ బత్తిన పర్యటన

హైదరాబాదు, నవంబరు 24— సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ఈ నెల 26 వ తేదీ రాత్రి పికిందరాబాద్-బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి మరునాటి ఉదయం ప్రోణాతలం చేరుకొంటారు.

అక్కడినుంచి దర్శపురం, అనంతపురం ప్రాంతాలకు కారులో ప్రయాణం చేసి, స్థానికంగా ఏర్పాటు చేసే అధికార అనధికార కార్యక్రమాలలో పాల్గొంటారు. 28 వ తేదీ ఉదయం హైదరాబాద్ చేరుకొంటారు.

వర్గీకృత ప్రకటన

వీలునామా ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా మద్దపురి గ్రామ కాపురస్తుడు పిప్పళ్ళ రామన్నగారి కుమారుడు దానయ్య తన అనంతరము జరుగవలసిన ఏర్పాట్లను గురించి తన తాలూకు యావదాస్తిని తన మనుమడు పిప్పళ్ళ సత్యనారాయణమూర్తి వగైరాలకు సంక్రమింపజేస్తూ తి. 28-12-1960 సం॥ తేదీన ఒక వీలునామా వ్రాసిఉన్నట్లున్నూ. సదరు పిప్పళ్ళ దానయ్య అకస్మాత్తుగా తి. 16-5-1972 వ తేదీన మద్దపురి గ్రామములో చనిపోయినట్లున్నూ. సదరు పిప్పళ్ళ దానయ్య తాలూకు ఆస్తులు భీమవరం తాలూకా (1) బొబ్బనపల్లి, (2) మంచెపూడి, నర్సాపురం తాలూక



కనబడుటలేదు

సిల్లమోరు గంగప్రసాద్

వయస్సు 22 సం॥రా. ఎత్తు 5'6", బాడీ. చామనఛాయ. గుండ్రని ముఖం.

నీవు ఇచ్చు సమాచార మార్గ నుండి నీ తల్లి దండ్రులు దిగులుతో నున్నారు నీ స్నేహితులు. నీ బంధువులు నీ రాకకై ఎదురు చూచుచున్నారు. నీవు ఎక్కడ వున్నా ఇంటికి రావలసినది.



కనబడుటలేదు

నన్నపనేని లక్ష్మీప్రభాకరిరావు. వయస్సు 35 సం॥రా. చామనఛాయ. ఎత్తు 5'6" కోల మొహం. దాదాపు నెరసిన జుట్టు.

నీ తండ్రిగారైన శ్రీ నన్నపనేని వీరయ్య చౌదరిగారు 17-11-74న సంస్థానమైనారు. కావున నీవు ఎక్కడ వున్నా ఇంటికి రావలసినది. నీవా రందరూ నీ రాకకై ఎదురు చూచుచున్నారు.

ఇట్లు — నీ సోదరులు :
నన్నపనేని వెంకట కృష్ణయ్య,
నన్నపనేని హనుమంతరావు.

1. కాకుమాను (ధాను 26) గుంటూరుజిల్లా: 2. కొత్తపేట (పోను 22039) గుంటూరు-1

రైతు సోదరులకు శుభవార్త !

హైబ్రిడ్ మొక్కజొన్న ... గంగా-5; గంగా పవర్-2; హై స్టార్స్.
హైబ్రిడ్ జొన్న ... సి. ఎస్. హెచ్ — 1
హైబ్రిడ్ సజ్జ ... హెచ్.బి-3; హెచ్. బి-4

మరియు అధిక దిగుబడినిచ్చు వరిపంగడపు రకములు విత్తనములు కాంట్రాక్టుపై ఈ రబి సీ జనలో పండించ గోరువారు ఈ క్రింది పేర్లు సమీపమున ప్రాసినారు. స్వయముగా విచ్చేసినగాని సంప్రదించ గోరుచున్నాము

కల్పతరు హైబ్రిడ్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్

ఏలూరు రోడ్డు సెంటర్, విజయవాడ-2.
ఫోను : 75948 గ్రామ్స్ : "కల్పతరు"

రాజమహేంద్ర బిల్డింగ్స్, కర్నూలు.
ఫోను : 699, 766. గ్రామ్స్ : "కల్పతరు"

260 పరుగులకు ఇండియా ఆలౌట్

—కనేట్కర్‌చే 65 పరుగులు

కాన్పూరు, నవంబర్ 24. ఇండియా, వెస్టిండీస్ జట్టుల మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టు రోజులో నేడు మూడవరోజున "టీ" విరామ సమయం తర్వాత 20 నిమిషాలలో భారత జట్టు మొదటి ఇన్నింగ్సులో 260 పరుగులకు ఔటయ్యారు.

తన్ను రేసు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేసిన భారతజట్టులో కనేట్కర్ (అజు) విశ్వనాథ్ (4) పరుగులతో బ్యాటింగ్ ప్రారంభించారు.

వెస్టిండీస్ పేస్‌బౌలర్స్ విజయం కొనసాగింతూ కెనెత్ లాయిడ్ బౌలింగ్‌కు గ్లవ్స్‌ను ప్రవేశపెట్టారు. అప్పుడు ఇండియా 85 పరుగులు చేసింది.

ఇండియా మొదటి నూరు పరుగులను 113 నిమిషాలలో 25.3 ఓవర్లతో చేసింది. గిల్స్ ఓవర్‌లో ఒక బంతిని విశ్వనాథ్ సిక్సర్‌కు కొట్టారు.

స్కోర్ 112 పరుగులకు చేరగా గిల్స్ బౌలింగ్‌లో విశ్వనాథ్ 21 పరుగులకు ఔటయ్యారు. విశ్వనాథ్ మొత్తం 87 నిమిషాలు బ్యాట్ చేసి మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో సహా 29 పరుగులు చేశారు. మొదట మొదటి గంటలో భారతీయ బ్యాట్స్‌మన్ 76 పరుగులు చేశారు.

విశ్వనాథ్, కనేట్కర్‌లు ఇరువురూ కలిసి 87 నిమిషాలలో 89 పరుగులు చేశారు. విశ్వనాథ్ ఔటయిన తర్వాత ఎబిడీ బ్యాటింగ్‌కు వచ్చారు. గిల్స్ బౌలింగ్‌లో అయిన మొదటి బౌండరీ కొట్టారు.

కొంతసేపు రాబర్ట్స్ బౌలింగ్ చేసిన తర్వాత లాయిడ్ రెండు వైపులనుంచి స్పిన్ బౌలర్స్—వాట్, గిల్స్‌ను ప్రవేశపెట్టారు.

కనేట్కర్ 115 నిమిషాలలోను ఎనిమిది బౌండరీలతోపాటు 50 పరుగులు చేశారు. లంచ్ విరామ సమయానికి కొద్దినిమిషాల

విజయవాడ టెన్నిస్‌లో పాల్గొన్న జాన్ ఫీవర్

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ ఉండవచ్చునట

లండన్, నవంబర్ 24 — బ్రిటన్ కామన్ మార్కెట్‌లో ఉండవచ్చునని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ జేమ్స్ కల్లాఘన్ తన్ను నూతనప్రాయంగా స్పష్టం చేశారు.

రాష్ట్రంనుంచి కేంద్రానికి హెచ్చు బియ్యం సేకరణ

ఈ ఏడాదిలో మొత్తం పది లక్షల టన్నులు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 24— రాష్ట్రం నుంచి కేంద్రం బియ్యాల నిమిత్తం 1974-75 లో ఇదివరకు ఏ ఏడాదిలో లేనంత ఎక్కువగా ఆహారధాన్యాలను సేకరించడం జరిగగలదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నది.

పేటి ఉదయం ఇక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వ్యవసాయం, రవాణా శాఖల మంత్రి శ్రీ జె. చొక్కారావు ఈ విషయాన్ని వెల్లడించారు.

నిడుదు కేంద్రం బియ్యాలు రాష్ట్రం నుంచి మూడు లక్షల టన్నుల ఆహారధాన్యాలను మాత్రమే ఇవ్వడానికి అంగీకరించినప్పటికీ, వాస్తవానికి జాతీయ శ్రేయస్సు దృష్ట్యా 4.2 లక్షల టన్నుల బియ్యాన్ని సమకూర్చి, కొత్త ప్రమాణాన్ని నిర్మించడం జరిగిందని మంత్రి చెప్పారు

అంత మొత్తంలో ఆహార ధాన్యాలను కేంద్రానికి ఇవ్వడం అప్పటికి అదే అపూర్వమని, కాని, మొత్తం జాతి శ్రేయస్సు దృష్ట్యా, 1974-75 వ సంవత్సరానికి కేంద్రం బియ్యాల నిమిత్తం మరింత అధిక మొత్తంలో బియ్యాన్ని ఇవ్వడం ద్వారా కొత్తప్రమాణాన్ని సాధించగలమని విశ్వసిస్తున్నట్టు ఆయన అన్నారు.

అభిజ్ఞవర్గాల సూచనల ప్రకారం ఈ ఏడాదిలో పదిలక్షల టన్నుల ఆహార ధాన్యాలను సేకరించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది.

అందులో యాభై శాతాన్ని—అంటే అయిదు లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్రానికి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నాగార్జునసాగర్ కాల్వల నిర్మాణాన్ని శీఘ్రతరం చేయడానికి అవసరమైనంత ఆర్థిక సహాయాన్ని చేయడానికి కేంద్రప్రభుత్వం సంసిద్ధమైతే కేంద్రం బియ్యాల నిమిత్తం అదిక మొత్తాలలో బియ్యాన్ని సమకూర్చగలమని ఏడేండ్ల ప్రకటిస్తూ వచ్చారు. ఆయన చేసిన ప్రకటనలకు అనుగుణంగానే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి నిర్ణయం తీసికొని వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

మంత్రి శ్రీ చొక్కారావు మాట్లాడుతూ కేంద్రానికి రాష్ట్రంనుంచి బియ్యం సరఫరా చేయడం ద్వారానేకాక ఇంకా విధాలుగా కూడా లోటుపడుతున్నదని. దేశంలో వర్షాలు పంటకాలం ఉత్పత్తి చేసే ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానాన్ని పొందిందనీ, దాని ఫలితంగా కేంద్రానికి ఎక్కువగా సుంకాల రూపంలో, విదేశీ మారకద్రవ్యం రూపంలో లభించే ఆదాయం విశేషంగా పెరుగుతున్నదని ఆయన వివరించారు.

రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పొగాకుపై ఇండియా ప్రభుత్వానికి పాలకు సెంట్రల్ ఎక్సయిజ్ పన్నుల రూపంలో 96 కోట్ల రూపాయలు. విదేశీ మారకద్రవ్యం రూపంలో 60 కోట్ల రూపాయలు లభిస్తున్నవని ఆయన ప్రకటించారు.

ఆకాశవాణి

మంగళవారం, నవంబర్ 26

విజయవాడ

ఉ॥ 7.30 భక్తి పిల్లగీతాలు. 7.45 సుప్రభాతగీతాలు, 8.20 కె. సుబ్రహ్మణ్యం: వయోలిన్. మ॥ 11.45 ఉన్నత పాఠశాల లకు. 12.05 కె. సుబ్రహ్మణ్యం: వయోలిన్. 1.40 కార్మికుల కార్యక్రమం. 1.20 లలితసంగీతం. 1.30 వనితావాణి. సా॥ 5.30 హైదరాబాద్ వలె. 7.45 యువవాణి. 8.00 నాటిక. 8.30 యువవాణి. 9.15 స్వాతంత్ర్యోద్యమ ప్రసంగం. 9.45 లలితసంగీతం: జి. కనకదుర్గ. 10.00 ఎడిటర్ అలీఖాన్, సలామత్ అలీఖాన్.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7.45 చిత్రసీమ. 8.20 విజయవాడ వలె. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 సంగీతమధుర. 1.20 హిందీపాఠం. 12.40 కార్మికుల కార్యక్రమం. 1.10 చిత్రసీమ. 1.30 వనితావాణి. సా॥ 5.30 కర్ణాటక సంగీతం. 6.30 గ్రామసీమలు. 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7.45 కవితాస్రవంతి. 8.00 నాటిక. 8.30 సంగీత సుధ. 9.15 వాద్యగోష్ఠి. 9.45 సినీమ్ ట్యూన్లు. 10.00 కర్ణాటక సంగీతం.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?

అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరామ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి. అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి. అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ.

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు.

ఇంతెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు.

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృధాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన తొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు.

ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృధాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు ధృఢమైన వ్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లుగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు.



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి :
నీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృధా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.



గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి :
గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీని వలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.



మిరప జొన్న

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి :

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

coromandel gromor

చేనుకు చేవ, రైతుకు రొక్కం—గ్రోమోర్

AIYARS-CF 427 TL

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త పంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు : ప్రాజెక్టు వింగ్

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్ : పి.డబ్ల్యు డి. యస్.యస్. కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట

చిట్ టెండరు నోటీసు నెం. 5/74-75

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను విడివిడిగా సీలుచేసిన టెండర్లు పి డబ్ల్యు డి. I. II&III రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుంచి ప్రసిద్ధి చెందిన సంస్థల నుంచి 12-12-74 తేదీ సా॥ గం. 4.00 ల వరకు తీసుకోబడి అదేరోజు సాయంత్రం గం. 4-30 లకు అప్పటికి హాజరుగావున్న కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	పనియొక్క సుమారు విలువ	ఎర్నెస్టుమనీ డిపాజిట్ 1½%	టెండర్ ఫారం అమ్మే తేదీ	కంట్రాక్టు కాలము	కంట్రాక్టు పద్ధతి
1)	16 వ లింక్ కెనాల్ యొక్క రిచ్ కి. మీ. 19.82 నుంచి 21.46 వరకు (మై. 2-2-334 నుంచి 13-2-444) వరకు ఎర్త్ ఎక్సావేషన్	రు. 2.20 000	3 300	రు. 30/—	6 మాసములు	ఎల్. ఎస్.
2)	16 వ లింక్ కెనాల్ యొక్క రిచ్ కి. మీ. 21.46 నుంచి 22.93 (మై. 13-2-444 నుంచి 14-1-640) వరకు ఎర్త్ ఎక్సావేషన్	2 07.000	3,100	30/—	6 మాసములు	ఎల్. ఎస్.
3)	16+17 బ్రాంచి కెనాల్ యొక్క కి మీ. 1.20 నుంచి 4.80 (మై 2/0 నుంచి 3/0) వరకు ఎర్త్ ఎక్సావేషన్	2.55 000	3 800	30/—	6 మాసములు	ఎల్. ఎస్
4)	16+17 వ బ్రాంచి కెనాల్ యొక్క కి. మీ. 4.80 నుంచి 6.44 (మై 3/0 నుంచి 4/0) వరకు	2 10 000	3,200	30/—	6 మాసములు	ఎల్. ఎస్.
5)	16+17 వ బ్రాంచి కెనాల్ యొక్క కి. మీ. 8.0 నుంచి 9 24 (మై 5/0 నుంచి 5/5+600) వరకు	1 40 000	2,100	30/—	6 మాసములు	ఎల్. ఎస్.
6)	16+17 వ బ్రాంచి కెనాల్ యొక్క కి. మీ. 9 53 (మై 507.270) వద్ద 7.80' డ్రాప్ నిర్మించుట	55.000	850	25/—	6 మాసములు	ఎల్. ఎస్.
7)	16+17 వ బ్రాంచి కెనాల్ యొక్క కి. మీ. 9 81 (మై 6 0 528) వద్ద 1.80' డ్రాప్ నిర్మించుట	51 000	800	25/—	6 మాసములు	ఎల్. ఎస.
8)	16+17 వ బ్రాంచి కెనాల్ యొక్క కి మీ. 11 28 (మై 7.0 066) వద్ద 7.80' డ్రాప్ నిర్మించుట	52 000	800	25/—	6 మాసములు	ఎల్. ఎస్.
9)	16 వ లింక్ కెనాల్ యొక్క కి. మీ. 22 60 (మై 14 0 250) వద్ద యు. టి. నిర్మించుట	63.000	950	25/—	6 మాసములు	ఎల్ ఎస్.
10)	బ్లాకు నెం 16 లో నందిగామ బ్రాంచి కెనాల్ యొక్క కి మీ. 21.03 (మై 17 1 220) వద్ద సింగిల్ లేన్ బ్రిడ్జి నిర్మించుట.	52 000	800	25/—	6 మాసములు	ఎల్. ఎస్.
11)	బ్లాకు నెం. 16 లో నందిగ మ బ్రాంచి కెనాల్ యొక్క కి. మీ. 36.57/36.16 (మై 22.5. 512/22 3.507) వద్ద సింగిల్ లేన్ బ్రిడ్జి నిర్మించుట.	53.000	800	25/—	6 మాసములు	ఎల్. ఎస్.

నోటు : ఎన్నిక అయిన టెండరుదారు ఎర్నెస్టుమనీకి అదనంగా ఎఫ్ ఎస్. డి. మాదిరి అగ్రిమెంటు ఖరారు సమయంలో 3% పంటు ఎర్నెస్టుమనీకి సమానమైన మొత్తమునకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి.

టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు 9-12-74 వరకు తీసుకొనబడును. ఆ తేదీ తర్వాత వేసు దరఖాస్తులు సాధారణముగా పరిశీలింపబడవు. 12-12-74 తేదీనుంచి 16-12-74 తేదీవరకు సూపరింటెండింగ్ ఇంజనీరు. ఎస్. ఎస్ సర్కిలు జగ్గయ్యపేట కార్యాలయమునందు. కార్యాలయము వారిచేయు గడులలో టెండరు షెడ్యూళ్ళు సమర్పించుట మైన తెల్పిన స్టేట్ మెంటులో తెలియపరచబడిన టెండరు షెడ్యూళ్ళ ఫీసు (వాపసు చేయబడదు) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, జగ్గయ్యపేటలో చెల్లింపు అయ్యేలా పే ఆర్డర్ అక్కౌంట్సు ఆఫీసరు. ఎస్. ఎస్. బ్రాంచ్ జగ్గయ్యపేట వారి పేర బ్యాంకు డ్రాఫ్టువ్వాలా తీసుకొని దరఖాస్తులలోవాటు జతపరచి పంపవలయును. పి డబ్ల్యు డి కంట్రాక్టుదారులు రిజిస్టరు అయినట్లు చూపు రాబాలా పత్రము కూడా దరఖాస్తులలోవాటు జాబితా చేయవలెను. ప్రత్యేకంగా కోరబడిన టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. పోస్టుద్వారా పొందగోరువారు నెట్ ఒకటికి రు. 5/-లు (అయిదు రూపాయలు మాత్రము) అదనంగా చెల్లించవలెను. టెండరు షెడ్యూళ్ళు రిజిస్టరు పోస్టులో పోయినవూ లేదా ఆలస్యంగా చేరినవూ దిగువ సంతకముదారు ఎట్టి బాధ్యత వహించరు.

చీఫ్ ఇంజనీరు. ఎస్. ఎస్. బ్రాంచ్‌వారి పేరు మీద 50 000/-లు స్టాండింగ్ సెక్యూరిటీ డిపాజిట్‌గా డిపాజిట్ చేసివున్న కంట్రాక్టరులు తెలియపరచిన ఎర్నెస్టుమనీ తేదీలలో 2/3 వంతు మాత్రమే చెల్లించవచ్చును.

ఏ కారణము చూపకుండనే ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరు నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట వారు రిజర్వు చేసుకొని వున్నారు.

(సం) ఆర్. సత్యనారాయణమూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్.

15-11-74

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao.